E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 05-07-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



‘గ్రూప్-1’పై పిటిషన్లు ప్రజాప్రయోజనాలకు విరుద్ధం » 3లో

మూడో రోజు ముగిసిన ఆట.. అదరగొట్టిన సిరాజ్, ఆకాశ్ » 6లో



ట్రేడ్ డీల్‌పై మదుపర్ల దృష్టి.. మార్కెట్లకు స్వల్ప లాభాలు » 4లో



ఎంతో ఆసక్తిగా ఉన్నాను.. ఎస్ఎస్ఎంబీ29 పై ప్రియాంక చోప్రా కామెంట్! » 5లో



## మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే
### వచ్చే ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లకు ఒక్కటీ తగ్గదు

**ఆపిందెవరో మోదీ ప్రభుత్వం చెప్పాలి**
**పాక్ పీచమణిచే అవకాశాన్ని చేజేతులా కోల్పోయారు**
**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజం**
**పహల్గాం ఘటనపై కేంద్రానికి దేశం యావత్తు అండగా నిలిచింది**
**రాజకీయ పార్టీలు కూడా మోదీకి మద్దతుగా గొంతు కలిపాయి**
**కీలక సమయంలో చేతులు ఎత్తేయడమే మోదీకి చేతనవుతుంది**
**మోదీ మాదిరి అప్పట్లో ఇందిరా గాంధీ భయపడలేదు**



ఈ కబురు: పాకిస్తాన్‌పై యుద్ధాన్ని ఆకస్మికంగా ఎందుకు ఆపేశారో, అసలు ఆపిందెవరో దేశ ప్రజలకు మోదీ ప్రభుత్వం చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. పహల్గాం ఘటనపై దేశం యావత్తు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని చెప్పారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు మోదీకి మద్దతు ఇస్తూ యుద్ధం చేయాలంటూ గొంతు కలిపాయని గుర్తుచేశారు. అయినా యుద్ధం కొనసాగించకుండా అర్ధాంతరంగా నిలిపివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.దేశానికున్న బలగంతో వీరోచితంగా పోరాడి పాక్ పీచమణిచి పీఓకేను స్వాధీనం చేసుకునే అవకాశాన్ని చేజేతులా కోల్పోవడం అత్యంత దురదృష్టకరమంటూ ఖర్గే ధ్వజమెత్తారు. జబ్బలు చరుచుకునే మోదీ కి కీలక సమయంలో చేతులు ఎత్తేయడమే చేతనవుతుందని విమర్శించారు.

తరువాయి 2లో

## ప్రగతి కారిడార్లుగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు



**అల్లూరి ఆశయ సాధన దిశగా కేంద్రం అడుగులు**
**మన్యం వీరుడి జయంత్యుత్సవాల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

ఈ కబురు: హైదరాబాద్ మాదాపూర్, న్యూస్‌టుడే: గిరిజనుల హక్కుల కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధన దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టంచేశారు. అందులో భాగంగానే ఒకప్పటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను గ్రోత్ కారిడార్లుగా, ఎడ్యుకేషన్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తోందన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి జయంత్యుత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లూరి జన్మస్థలంలో నిర్మించిన స్మారక మందిరాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. అల్లూరి పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్న క్షత్రియ సేవా సమితిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “బ్రిటిషర్ల కబంధ హస్తాల నుంచి దేశాన్ని విముక్తం చేయడానికి అల్లూరి, చంద్రశేఖర్ ఆజాద్ వంటి వీరులు పిన్న వయసులోనే ప్రాణాలర్పించారు. అల్లూరి 26 ఏళ్ల వయసులోనే గెరిల్లా యుద్ధంతో బ్రిటిష్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారు. ఆయన నడయాడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. చింతపల్లి ఠాణాను జాతీయ వారసత్వ కట్టడంగా మారుస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు, హాస్టళ్లు నిర్మించా . నైపుణ్య కేంద్రాలనూ ఏర్పాటు చేస్తామన్నారు. మొబైల్ నెట్‌వర్క్ కోసం 10 వేలకుపైగా టవర్లను ఏర్పాటు చేస్తున్నాం. అడవులను కాపాడుతూ, పర్యావరణ సమతౌల్యాన్ని పాటిస్తూ... 50 వేలకుపైగా ఫారెస్ట్ వెల్త్ గ్రూపులను ఏర్పాటుచేసి, 4వేలకుపైగా డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా అటవీ ఉత్పత్తులకు బ్రాండ్ కల్పించి గిరిజనులకు ఉపాధి కల్పించాం” అని వివరించారు. అనంతరం తెలుగు రాష్ట్రాల చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న క్షత్రియ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రాజ్‌నాథ్‌సింగ్ సన్మానించారు.

తరువాయి 3లో



## ప్రధాని మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత జాతీయ పురస్కారం

ఈ కబురు: కరీబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ‘ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో’తో ఆయన్ను సత్కరించారు. ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టెన్ కార్లా కంగాలో చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 140కోట్ల మంది భారతీయుల తరపున పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

తరువాయి 3లో

ఆగస్టుకల్లా కొత్త పాస్ పుస్తకాలు » 2లో



నిలకడగానే కేసీఆర్ ఆరోగ్యం » 2లో



## ‘వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు’పై అధ్యక్షుడు సంతకం.. చట్టంగా మారిన ట్రంప్ కలల బిల్లు

తరువాయి 2లో



## కుత్తుకలు కోస్తామంటే బెదిరిపోం



ఈ కబురు: ఒంగోలు: రౌడీయిజం చేస్తాం.. గూండాగిరీ చేస్తామంటూ వైకాపా నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని, వారి తాటాకు చప్పళ్లకు భయపడేది లేదని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. అధికారంలో ఉన్నప్పుడు అందరినీ ఇలా భయభ్రాంతులకు గురి చేయడం వల్లే గత ఎన్నికల్లో ఆ పార్టీ 11 సీట్లకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కుత్తుకలు కోస్తాం.. మళ్లీ అధికారంలోకి వస్తాం..

తరువాయి 2లో

## మాజీ సీఎం రోశయ్య సేవలు మరువలేనివి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
లక్డీకాపుల్‌లో ఘనంగా విగ్రహావిష్కరణ
రవీంద్రభారతిలో జయంతి సభ

తరువాయి 2లో

## ఇరాన్ అణుకేంద్రాలపై దాడి చేసిన ‘గబ్బిలం’ ఎక్కడున్నట్లు?



ఈ కబురు:ఇరాన్‌లోనిఅణు స్థావరాలే లక్ష్యంగా గగన తల దాడులు చేసిన ఇజ్రాయెల్‌కుప్రత్యక్ష మద్దతిస్తూ.. కీలక మైన ఫోర్డో, నటాంజ్ అణు కేంద్రాలపై అమెరికాబంకర్ బస్టర్‌లనుప్రయోగించింది. దీని కోసం బి2 స్పిరిట్ యుద్ధ విమానాలను వినియోగించింది. ఈ ఆపరేషన్ తాజాగా కీలక మలుపుతిరిగింది. అమెరికా ప్రయోగించిన రెండు గ్రూపుల్లో ఒక గ్రూప్ తిరిగి ఎయిర్‌బేస్‌కు చేరుకోగా.. మరో గ్రూప్‌లోని ఓ విమానం ఏమైందన్న దానిపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఆపరేషన్‌లో భాగంగా జూన్ 21న అమెరికా రెండు గ్రూపులుగా మిసోరీ వైట్‌మ్యాన్ ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బి2 బాంబర్లను ప్రయోగించింది. అందులో ఒక గ్రూప్ ఇరాన్ డిఫెన్స్ సిస్టమ్‌ను తప్పుదోవ పట్టించేలా పసిఫిక్ మహా సముద్రానికి పశ్చిమభాగం వైపుగా దూసుకెళ్లింది. వెనువెంటనే బంకర్ బస్టర్లను తీసుకొని 7 స్పిరిట్ యుద్ధవిమానాలు ఫోర్డో, నటాంజ్ అణుకేంద్రాలపై దాడి చేశాయి. ఈ మేరకు యూరోఆసియన్ టైమ్స్ జూన్ 27న కథనం వెలువరించింది. ఆపరేషన్ ముగించుకొని 37 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఓ గ్రూప్ ఎయిర్‌బేస్‌కు చేరుకుంది. అయితే, రెండో గ్రూప్‌లోని ఓ విమానం ఎక్కడుందన్నదానిపై స్పష్టత కొరవడింది.

తరువాయి 3లో

మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై స్పందించిన కేటీఆర్



తరువాయి 3 లో

ఆపరేషన్ సిందూర్ మా నిబద్ధతకు నిదర్శనం: అమిత్‌షా



తరువాయి 3లో

మొదటి పేజీ తరువాయి

# మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే

## వచ్చే ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లకు ఒక్కటీ తగ్గదు






ఈ కబురు: పాకిస్తాన్‌పై యుద్ధాన్ని ఆకస్మికంగా ఎందుకు ఆపేశారో, అసలు ఆపిందెవరో దేశ ప్రజలకు మోదీ ప్రభుత్వం చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. పహల్గాం ఘటనపై దేశం యావత్తు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని చెప్పారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు మోదీకి మద్దతు ఇస్తూ యుద్ధం చేయాలంటూ గొంతు కలిపాయని గుర్తుచేశారు. అయినా యుద్ధం కొనసాగించకుండా అర్ధాంతరంగా నిలిపివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.దేశానికున్న బలగంతో వీరోచితంగా పోరాడి పాక్ పీచమణిచి పీఓకేను స్వాదీనం చేసుకునే అవకాశాన్ని చేజేతులా కోల్పోవడం అత్యంత దురదృష్టకరమంటూ ఖర్గే ధ్వజమెత్తారు. జబ్బలు చరుచుకునే మోదీ కి కీలక సమయంలో చేతులు ఎత్తేయడమే చేతనవుతుందని విమర్శించారు. దేశరక్షణ, సైనికులపై ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి గైర్హాజరు కావడం ఆయన దేశభక్తికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

**మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదు?**

'గంభీరంగా కనిపిస్తున్నట్లు నటించే మోదీ నిజానికి అత్యంత భయస్తుడు. ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ స్వదేశంలో అగ్నిగుండంగా మారిన మణిపూర్‌కు మాత్రం వెళ్లలేదు. మణిపూర్ భారత్‌కు అత్యంత కీలకమైన ప్రదేశం. అక్కడ జరుగుతున్న ఆందోళనలను పరిశీలించేందుకు నేను, రాహుల్‌గాంధీ వెళ్లాం. బాధితులను పరామర్శించాం. మరి మోదీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదు? వారు దేశ పౌరులు కాదా? దేశ ప్రజలను పట్టించుకోకుండా ప్రపంచ దేశాలు తిరుగుతూ దేశ ప్రజలను మోదీ రోడ్లపై వదిలేశారు. మోదీ మాదిరి అప్పట్లో ఇందిరాగాంధీ భయపడలేదు. బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని చెప్పి చేసి చూపించారు..' అని ఖర్గే చెప్పారు.

**కాంగ్రెస్ సర్కారు వచ్చాకే అందరికీ అభివృద్ధి ఫలాలు**

'కార్యకర్తల కృషితోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆత్మ. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని చేసిన ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సమయంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అర్థమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. కీలక రంగాలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, రైతుభరోసా, రుణమాఫీ లాంటి ఎన్నో పథకాలు అమల్లోకి వచ్చాయి. ఇవన్నీ ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి. రాజ్యాంగం నుంచి లౌకిక పదాన్ని తొలగించలేరు.. హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ సంస్థలు దాదాపు 50కి పైగా కాంగ్రెస్ పాలనలో ఏర్పడ్డాయి. మరి మోదీ ప్రభుత్వం హైదరాబాద్‌కు ఏమిచ్చిందో చెప్పాలి. నల్లధనం తెచ్చి ప్రతి వ్యక్తికి రూ.15 లక్షలు ఇస్తానన్న మోదీ ఆ తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలో లేదని బీజేపీ చెప్తోంది. కానీ రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసేయలేరు. సెక్యులర్ అనే పదంతో ఇబ్బందిగా ఉంటే బీజేపీ పార్టీ ప్రణాళిక నుంచి ఆ పదం తొలగించి చూపించాలి..' అని ఖర్గే సవాల్ చేశారు.

**కాంగ్రెస్‌కు కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లు: సీఎం**

'తెలంగాణలో అధికార మదంతో తమకు తిరుగు లేదనే అహంకారంతో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ కార్యకర్తలకే దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లు. కార్యకర్తల కృషితో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం..ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పటికీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం ఏర్పాటైన 18 నెలల్లోనే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. ఈ పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయి. తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శంగా మారుతోంది. ఈ పథకాలను కేంద్ర ప్రభుత్వం సైతం అమలు చేయాల్సిన పరిస్థితి వస్తోంది..' అని సీఎం రేవంత్ చెప్పారు.

**ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి**

'అద్భుతమైన పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నప్పటికీ వాటిని ప్రచారం చేసుకోవడంలో విఫలమవుతున్నాం. ప్రతి శాఖలో ఒక సంక్షేమ పథకం ఉంది. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉంది. ప్రజా ప్రభుత్వం ప్రతి హామీ అమలు చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కుల సర్వే హామీ ఇచ్చి అమలు చేసి చూపించాం. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దానిని జనగణనలో చేర్చింది. మహిళా సంఘాలకు ఆర్టీసీలో బస్సులు అద్దెకు ఇప్పించి లాభాలు గడించేలా ప్రోత్సహిస్తున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్‌బంక్‌లు ఏర్పాటు చేయిస్తూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. కోటిమంది మహిళలను ఎస్‌హెచ్‌జీల్లో చేర్పించి కోటీశ్వరులుగా చేసే బాధ్యత ప్రభుత్వానిదే. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. 18 నెలల్లో రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. వంద నియోజకవర్గాల్లో రూ.20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను స్థాపించాం. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలి. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి. ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదంటూ కొందరు వెకిలిగా వ్యాఖ్యానించారు. కానీ 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించాం. ఈ అంశంపై మోదీ, కిషన్‌రెడ్డి, కేసీఆర్ చర్చకు రావాలి. రైతులకు ఎవరు మేలు చేశారో అసెంబ్లీ సాక్షిగా చర్చిద్దాం..' అని ముఖ్యమంత్రి సవాల్ చేశారు.

**కార్యకర్తల ఎన్నికలొస్తున్నాయి..**

'రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనతో అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ, 15 పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి అధిష్టానానికి బహుమతి ఇచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. స్టేజిమీద ఉన్న నాయకుల ఎన్నికలు అయ్యాయి. ఇప్పుడు కార్యకర్తల ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించే బాధ్యత కార్యకర్తలపైనే ఉంది. కార్యకర్తల గెలుపు కోసం పూర్తి సహకారం అందిస్తాం. టిక్కెట్ల కోసం ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదు. బీఫామే ఇంటికి వస్తుంది..' అని సీఎం అన్నారు. కాగా బహిరంగ సభ అనంతరం ఖర్గే బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు.

మొదటి పేజీ తరువాయి

# మాజీ సీఎం రోశయ్య సేవలు మరువలేనివి



ఈ కబురు: రవీంద్రభారతి, ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు దివంగత ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అందించిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. శుక్రవారం రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లక్డీకాపుల్ ద్వారకా కూడలిలో దాదాపు రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 9 అడుగుల రోశయ్య కాంస్య విగ్రహాన్ని రేవంత్‌రెడ్డి, ఖర్గే ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం రవీంద్రభారతిలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోశయ్య 92వ జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో రోశయ్య చేసిన ప్రసంగాలు స్ఫూర్తిదాయకమని, యువ రాజకీయ నాయకులు వాటిని అనుసరించాలని సూచించారు. రోశయ్య ఎంతో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఉమ్మడి రాష్ట్రం అప్పుల పాలుకాకుండా జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు రోశయ్య ప్రసంగాలు పవిత్ర పుస్తకం లాంటివని పేర్కొన్నారు. మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, జూపల్లి, అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌లో ఎవరు సీఎం అయినా ఆ తర్వాతి స్థానంలో రోశయ్య ఉండాలని కోరుకునేవారన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు అనిల్‌యాదవ్, టీజీ వెంకటేశ్, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, రోశయ్య కుమారులు శివసుబ్బారావు, మూర్తి, ఇతర కుటుంబసభ్యులు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కాల్వ సుజాత, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆగస్టుకల్లా కొత్త పాస్ పుస్తకాలు

ఈకబురు:అమరావతి:''వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్లను రూ.100 రుసుముతో గ్రామ/ వార్డు సచివాలయాల్లోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి. సదరు ఆస్తి విలువ రూ.10 లక్షలు దాటితే రూ.1,000 ఫీజు తీసుకోవాలి. యజమాని మరణించాక జరిగే వారసత్వ సంక్రమణ భాగస్వామ్య రిజిస్ట్రేషన్లే సచివాలయాల్లో చేయాలి. ఈ మేరకు గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బందికి అధికారాలు ఇవ్వాలి'' అని రెవెన్యూ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానులకు ఆగస్టు నాటికి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందించాలని సూచించారు. ''రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇంటిస్థలాల పంపిణీ రెండేళ్లలో జరగాలి. మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి. దీని ప్రకారం రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇల్లు లక్ష్యాన్ని చేరుకోవాలి. పేదలకు ఇళ్లు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల మంత్రులతో కమిటీని ఏర్పాటుచేయాలి. రాష్ట్రంలో ఇప్పటివరకు 99,390 మంది ఇంటిస్థలాల కోసం దరఖాస్తు చేయగా 2,051 ఎకరాలను సేకరించాలి. గతంతో పోల్చుకుంటే రెవెన్యూశాఖ పనితీరు కొంత మెరుగుపడింది. పూర్తిస్థాయి సంతృప్తి సాధించేందుకు మరింత కష్టపడాలి'' అని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖ పనితీరుపై శుక్రవారం సీఎం సమీక్షించారు.

**2027 డిసెంబరు నాటికి రీసర్వే పూర్తిచేయాలి**

''ప్రతి పట్టాదారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్‌తో పాటు ఆధార్ నంబరు ఆధారంగా ప్రతి యజమాని తమ సొంత భూమి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, విధానాలపై కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. భూముల రీసర్వే 2027 డిసెంబరు నాటికి పూర్తికావాలి. నాలా చట్టం రద్దుకు కసరత్తు పూర్తిచేసి మంత్రివర్గ సమావేశం ముందుకు తీసుకురావాలి'' అని సీఎం స్పష్టంచేశారు.

**ప్రొటోకాల్ విధుల నుంచి మినహాయింపు**

''రెవెన్యూ అధికారులను ప్రొటోకాల్ డ్యూటీల నుంచి మినహాయించాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు వాళ్ల శాఖ అధికారులు వెళ్తే చాలు. డిప్యూటీ కలెక్టర్ అనేది పనిష్మెంట్ పోస్టు కాదు. వారికి సదుపాయాలు కల్పించి, వారితో పని చేయించుకోవాలి. వాట్సప్ గవర్నెన్స్‌లో వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. వచ్చే అక్టోబరు నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ పూర్తిచేయాలి'' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**భూ వివరాలు కనిపించేలా పోర్టల్**

రెవెన్యూ శాఖ కొత్త పోర్టల్ గురించి సీఎం చంద్రబాబుకు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సీసీఎల్ఏ అదనపు కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి వివరించారు. ''రాష్ట్రంలోనూ భూముల స్వరూపాన్ని, ఇతర వివరాలను పోర్టల్ ద్వారా చూడొచ్చు. భూమిని గుర్తించగానే దాని యజమాని, ఇతర వివరాలు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్‌పై కనిపిస్తాయి. క్రయ విక్రయాల సమయంలో సులువుగా ఉంటుంది'' అని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఈ పోర్టల్‌ను సమగ్రంగా తీసుకురావాలని, మంచి పేరు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. 'కూటమి ప్రభుత్వ వచ్చాక నిర్వహించిన 17,600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు అందాయి. వీటిలో 668 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 4,50,603 విజ్ఞప్తులు రాగా, 3,99,645 పరిష్కరించాం. ఆటో మ్యుటేషన్ కింద 1.93 లక్షలు దరఖాస్తులు వస్తే.. వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. అధికారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయపరమైన చిక్కులు ఉంటే అర్జీదారులకు వివరిస్తున్నాం' అని అధికారులు సీఎంకు తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

# నిలకడగానే కేసీఆర్ ఆరోగ్యం

ఈ కబురు: హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(71) ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గత రెండు రోజులుగా నీరసంగా ఉన్న ఆయన.. వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచనతో నిన్న నగరంలోని ఓ ప్రముఖ ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయనతోపాటు కుటుంబ సభ్యులు ఉండగా.. తాజాగా కూతురు-ఎమ్మెల్సీ కవిత ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. కేసీఆర్ నీరసంగా ఉండటంతో ఆస్పత్రిలో చేరారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే వైద్య బృందం ఇదివరకే ఉందని ప్రకటించింది. కేసీఆర్ షుగర్ లెవెల్స్ కాస్త పెరగగా, సోడియం లెవెల్స్ కాస్త తగ్గాయని తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్ కు షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్ చేసి, సోడియం లెవెల్స్‌ను పెంచుతున్నామని హెల్త్ బులిటెన్ ద్వారా వెల్లడించింది. అయితే.. ఆయనకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకా కొన్ని పరీక్షలు చేయాల్సి ఉందన్న వైద్యులు.. కోలుకునేందుకు మరో రెండు రోజులు పట్టొచ్చని, అప్పుడే ఆయన్ని డిశ్చార్జి చేసే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఆస్పత్రి వైద్యులు, అధికారులతో స్వయంగా మాట్లాడిన సీఎం.. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా కేసీఆర్ ఆరోగ్య స్థితిపై ఆరా తీశారు. మరోవైపు.. కేసీఆర్ అనారోగ్య వార్తలతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆస్పత్రి వద్దకు తరలి వస్తున్నారు.

# కుత్తుకలు కోస్తామంటే బెదిరిపోం

ఈ కబురు: ఒంగోలు: రౌడీయిజం చేస్తాం.. గూండాగిరీ చేస్తామంటూ వైకాపా నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని, వారి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. అధికారంలో ఉన్నప్పుడు అందరినీ ఇలా భయభ్రాంతులకు గురి చేయడం వల్లే గత ఎన్నికల్లో ఆ పార్టీ 11 సీట్లకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కుత్తుకలు కోస్తాం.. మళ్లీ అధికారంలోకి వస్తాం.. అనే భావనలో ఉన్నారని, వారెలా అధికారంలోకి వస్తారో తామూ చూస్తామని పవన్ సవాల్ చేశారు. ఇలాంటి డైలాగ్‌లు సినిమాలో చెప్పడానికే ఇబ్బందిగా ఉంటుందని, వాళ్లు కోసేస్తామంటే తామేమీ సిద్ధంగా లేమని అన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో రూ.1,290 కోట్ల విలువైన జలజీవన్ మిషన్ పనులకు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా దేశంలోనే తీవ్ర కరవుతో ఉన్న ప్రాంతమని, తాము కనిగిరిలో ఉన్నప్పుడు ఇక్కడ ఫ్లోరైడ్ నీటితో కాళ్లు, నడుం వంగిపోతాయని చెప్పడంతో ఆరు నెలల్లో వేరే ప్రాంతానికి వెళ్లిపోవాల్సి వచ్చిందన్నారు. నాలుగు దశాబ్దాల కిందటే ఈ సమస్యను గుర్తించిన తాను మొదటి ప్రాధాన్యంగా ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి జలజీవన్ మిషన్ నిధులు భారీఎత్తున వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 10 లక్షల మందికి తాగునీరందనుందని తెలిపారు. ఈ పథకాన్ని ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని చెప్పారు.

మార్కాపురంలో తాగునీటి పథకం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చిత్రంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, మగ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ రియాజ్, దామచర్ల జనార్దనరావు, విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, డీబీవీ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, బాలాజీ తదితరులు

**జలజీవన్‌కు ప్రాణం పోశాం..**

201924 మధ్య కాలంలో జలజీవన్ పథకం కింద రాష్ట్రానికి రూ.26,000 కోట్లు కేటాయిస్తే, రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడంతో నిధులు మురిగిపోయాయని పవన్ తెలిపారు. కేవలం రూ.4,000 కోట్లు ఖర్చు చేశారని, అవి కూడా కేవలం పైపులు వేసి వదిలేశారన్నారు. కనీసం నీళ్లు ఎక్కడ నుంచి వస్తాయనే ఆలోచన కూడా చేయలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే జలజీవన్‌కు నిధులను ఆపేశారని.. దీంతో తాను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెళ్లి జలశక్తి మంత్రిని కలిసి విన్నవించామన్నారు. ప్రకాశంతో పాటు అనంతపురం, పల్నాడు, శ్రీకాకుళం ప్రాంతాలకు నీరందించేందుకు రూ.86,000 కోట్లు అవసరమవుతాయని వివరించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో భారీఎత్తున నిధులు ఇస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులను పెద్దసంఖ్యలో గెలిపించడంతోనే ఇదంతా జరుగుతోందని ఆయన వివరించారు. మార్కాపురంలోని చెన్నకేశవస్వామి దేవస్థానం భూముల ఆక్రమణల గురించి ప్రస్తావిస్తూ.. వైకాపా నాయకులు దేవాదాయ శాఖ భూములను పెద్దఎత్తున ఆక్రమించారని వాటిపై చర్యలు తీసుకోవాలని వేదికపై ఉన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

సభకు వచ్చిన జనం

**కూటమిలో ఒకరికొకరం గౌరవించుకోవాలి..**

కూటమి ప్రభుత్వంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు ఒకరికొకరు గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలని పవన్ కల్యాణ్ నాయకులకు హితవు పలికారు. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ కాదన్నారు. తల్లిదండ్రులు తిట్టుకుంటూ లేస్తే.. పిల్లలు కొట్టుకుంటూ లేస్తారని, గ్రామస్థాయిలో నాయకుల మధ్య కొన్ని ఇబ్బందులున్నా అంతా కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు. 'భాజపా లేకుంటే జలజీవన్ నిధులు ఇన్ని రావని తెలిపారు. చంద్రబాబుకు పాలనలో అపార అనుభవం ఉంది.. నాకు పోరాడే శక్తి ఉంది.. అనుభవం లేదు..' అని పవన్ అన్నారు. గత పాలకులు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం చిన్న మొక్కగా ఉందని, 15 ఏళ్ల స్థిరత్వం ఇస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే పదిహేనేళ్లు కలిసి ఉందామని చెబుతున్నానన్నారు. తనకు పార్టీ కంటే, కూటమి ప్రభుత్వం కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

**అందుకే బాలినేనిని తీసుకున్నాం**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మార్కాపురం సభావేదికపై కూర్చోవడం చర్చనీయాంశమైంది. ప్రసంగం చివర్లో పవన్ కల్యాణ్ ఆయన గురించి మాట్లాడుతూ బాలినేని రాజకీయం ఎలా చేయాలో తెలిసిన వ్యక్తి అని, సమస్యలపై బలంగా మాట్లాడతారన్నారు. తనకు అన్నివిధాలా సాయంగా నిలిచారని తెలిపారు. కక్ష సాధింపులకు పాల్పడే వ్యక్తి కాదని పేర్కొన్నారు. కుటుంబంలోకి కొత్త సభ్యులు వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులుంటాయని సర్దుకుపోవాలని వివరించారు. అంతా కలిసి ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సభలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'పై అధ్యక్షుడు సంతకం..

## చట్టంగా మారిన ట్రంప్ కలల బిల్లు

ఈ కబురు: వాషింగ్టన్: అమెరికా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. దీంతో ఈ బిల్లు చట్ట రూపం దాల్చింది. రిపబ్లికన్ సభ్యులు, అధికారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న వేళ ఈ బిల్లుపై ఆయన సంతకం చేశారు. పన్నుల్లో కోత, వ్యయ నియంత్రణల కోసం ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుపై ఇటీవల సెనెట్‌లో సుదీర్ఘ చర్చ సాగింది. ముగ్గురు రిపబ్లికన్‌లు వ్యతిరేకంగా ఓటు వేసినప్పటికీ 5150 తేడాతో అక్కడ ఆమోదం లభించింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ టై బ్రేకర్‌గా మారి బిల్లును గట్టెక్కించారు. అనంతరం ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ అనంతరం జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 218, వ్యతిరేకంగా 214 ఓట్లు వచ్చాయి. ప్రతినిధుల సభలో బిల్లును ఇద్దరు రిపబ్లికన్లు వ్యతిరేకించారు.



# ప్రగతి కారిడార్లుగా మావోయిస్టు ప్రభావిత



ఈ కబురు: హైదరాబాద్ మాదాపూర్, న్యూస్టుడే: గిరిజనుల హక్కుల కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధన దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టంచేశారు. అందులో భాగంగానే ఒకప్పటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను గ్రోత్ కారిడార్లుగా, ఎడ్యుకేషన్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తోందన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి జయంత్యుత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లూరి జన్మస్థలంలో నిర్మించిన స్మారక మందిరాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. అల్లూరి పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్న క్షత్రియ సేవా సమితిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "బ్రిటిషర్ల కబంధ హస్తాల నుంచి దేశాన్ని విముక్తం చేయడానికి అల్లూరి, చంద్రశేఖర్ ఆజాద్ వంటి వీరులు పిన్న వయసులోనే ప్రాణాలర్పించారు. అల్లూరి 26 ఏళ్ల వయసులోనే గెరిల్లా యుద్ధంతో బ్రిటిష్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారు. ఆయన నడయాడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. చింతపల్లి ఠాణాను జాతీయ వారసత్వ కట్టడంగా మారుస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు, హాస్టళ్లు నిర్మించాం. నైపుణ్య కేంద్రాలనూ ఏర్పాటు చేస్తామన్నారు. మొబైల్ నెట్‌వర్క్ కోసం 10 వేలకుపైగా టవర్లను ఏర్పాటు చేస్తున్నాం. అడవులను కాపాడుతూ, పర్యావరణ సమతౌల్యాన్ని పాటిస్తూ... 50 వేలకుపైగా ఫారెస్ట్ వెల్త్ గ్రూపులను ఏర్పాటుచేసి, 4వేలకుపైగా డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా అటవీ ఉత్పత్తులకు బ్రాండ్ కల్పించి గిరిజనులకు ఉపాధి కల్పించాం" అని వివరించారు. అనంతరం తెలుగు రాష్ట్రాల చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న క్షత్రియ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రాజ్‌నాథ్‌సింగ్ సన్మానించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా అల్లూరి జయంత్యుత్సవాలను నిర్వహించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. అల్లూరితో కలిసి పోరాడిన కుటుంబాల వారి కోసం ఇళ్లను నిర్మించడానికి క్షత్రియ సేవా సమితి, ఎన్‌సీసీ లిమిటెడ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయన గొప్ప క్షత్రియుడు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసిన ఏపీలోని అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని మంపా చెరువును కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వర్చువల్‌గా ఆవిష్కరించారు. తన కోసం కాకుండా తనవారి కోసం పోరాడిన అల్లూరి గొప్ప క్షత్రియుడన్నారు. ఆ యోధుడి స్ఫూర్తితో... మోదీ నాయకత్వంలో భారత్ శక్తిమంతంగా, సంపన్న దేశంగా ముందుకుసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీనివాస్‌వర్మ, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, పారిశ్రామికవేత్త అల్లూరి సీతారామరాజు, కర్ణాటక సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి సుభాష్‌చంద్రబోస్‌రాజు, ఎన్‌సీసీ లిమిటెడ్ డైరెక్టర్ ఏఎస్ఎన్ రాజు, క్షత్రియ సేవా సమితి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల అధ్యక్షులు భూపతిరాజు, సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై స్పందించిన కేటీఆర్



ఈ కబురు: బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన తనయుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుందని చెప్పారు. బ్లడ్ షుగర్, సోడియం లెవల్స్ సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగా నిన్న సాయంత్రం ఆయన సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చేరారని తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో కేసీఆర్ కొన్ని రోజులు ఆస్పత్రిలో ఉండనున్నారని చెప్పారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరాతీస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# 'గ్రూప్1'పై పిటిషన్లు ప్రజాప్రయోజనాలకు విరుద్ధం



## 14 ఏళ్లుగా నియామకాల్లేవు హైకోర్టుకు ఎంపికైన అభ్యర్థుల నివేదన

ఈ కబురు: హైదరాబాద్: గ్రూప్1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లు ప్రజాప్రయోజనాలకు విరుద్ధమని.. 14 ఏళ్లుగా నియామకాలు లేక ఓవైపు నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు రాష్ట్ర పాలన కుంటుపడుతోందని.. ఎంపికైన అభ్యర్థులు హైకోర్టుకు నివేదించారు. గ్రూప్1 పరీక్షల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు శుక్రవారం విచారణ కొనసాగించారు. ఈ పిటిషన్లలో ప్రతివాదులుగా చేరిన.. ఎంపికైన అభ్యర్థుల తరపున సీనియర్ న్యాయవాది కె.లక్ష్మీనరసింహ వాదనలు వినిపిస్తూ పిటిషన్లువేసే అర్హత పిటిషనర్లకు లేదన్నారు. పరీక్షల వల్ల వారు ఏరకంగా నష్టపోయారో.. రెండు హాల్‌టికెట్ల జారీవల్ల వారికి ఏం నష్టం వాటిల్లిందో చెప్పలేదన్నారు. దివ్యాంగులను దూరంగా ఉన్న ప్రాంతాలకు తరలించారంటూ పిటిషనర్లు ఎందుకు చెప్పాలని.. ఇబ్బంది ఉంటే దివ్యాంగులే కోర్టును ఆశ్రయిస్తారని, అంతేగానీ వారి తరపున వీరు ఎందుకు పిటిషన్లు వేశారన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేసి నియామకాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రస్తుతం ఈ ఉద్యోగం రాకపోతే వారు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇదే నోటిఫికేషన్‌పై గతంలో పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారని, సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించిందన్నారు. పూజితారెడ్డి అనే అభ్యర్థి సామాజిక మధ్యమంలో పెట్టిన పోస్టు వల్ల వివాదం మొదలైందని, తర్వాత ఒకదానికొకటి పెరుగుతూ వచ్చాయన్నారు. టీజీపీఎస్సీ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించిందని, ఎంపిక కానివారు చేసే ఆరోపణల వల్ల ఎంపికైన అభ్యర్థులకు నష్టం వాటిల్లుతోందన్నారు. ఏవైనా ఒకట్రెండు పొరపాట్లు గుర్తించినట్లయితే వాటిని సరిదిద్దాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేయవచ్చన్నారు. నియామక ప్రక్రియను తుది దశలో రద్దుచేస్తే ఎంపికైనవారి హక్కులకు భంగం కలుగుతుందన్నారు. దీనిపై సోమవారమూ వాదనలు కొనసాగనున్నాయి.

# ప్రధాని మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత జాతీయ పురస్కారం

**ఈ కబురు: కరీబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'తో ఆయన్ను సత్కరించారు. ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టెన్ కార్లా కంగాలో చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 140కోట్ల మంది భారతీయుల తరపున పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు తెలిపారు.**

**దేశ అత్యున్నత జాతీయ పురస్కారాన్ని అందజేసినందుకు ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం ఇరుదేశాల మధ్య శాశ్వత స్నేహ సంబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని మోదీ అన్నారు. 180 ఏళ్ల క్రితం నుంచి భారత్, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాల మధ్య సంబంధాలు ఉన్నాయని, ఇక్కడ స్థిరపడిన భారతీయులే అందుకు నిదర్శనమని చెప్పారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డు అందుకున్న తొలి విదేశీ నేత మోదీయేనని భారత విదేశాంగశాఖ వెల్లడించింది.**



# ఆపరేషన్ సిందూర్ మా నిబద్ధతకు నిదర్శనం: అమిత్‌షా



ఈ కబురు: దేశ సార్వభౌమాధికార రక్షణకు ప్రభుత్వం, సాయుధ దళాలు ఎంత నిబద్ధతతో ఉన్నాయో చెప్పేందుకు ఆపరేషన్ సిందూర్ అద్భుతమైన ఉదాహరణ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అభివర్ణించారు. పుణెలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ "పీష్వా బాజీరావు స్మారకానికి ఎన్‌డీఏనే అత్యంత అనువైన ప్రదేశం. ఇక్కడే మన సైనిక నాయకత్వం శిక్షణ పొందుతోంది. మన స్వాతంత్ర్య సంగ్రామం శివాజీ మహారాజ్ నుంచే మొదలైంది. పీష్వాలు దానిని మరో 100 ఏళ్లు ముందుకు తీసుకెళ్లారు. ఇదే జరగకపోతే భారత దేశ ప్రాథమిక నిర్మాణం నిలిచిపోయేది" అని పేర్కొన్నారు. బాజీరావు తన 40 ఏళ్ల జీవితంలో ఎవరికి సాధ్యం కాని రీతిలో చరిత్ర సృష్టించారన్నారు. ఈ పర్యటనలో అమిత్‌షా నగరంలో జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్‌ను ప్రారంభించారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని తొమ్మిది టెర్రరిస్టు క్యాంపులపై భారత్ విరుచుకుపడి ధ్వంసం చేసింది. అనంతరం ఇరు దేశాల మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని కీలక సైనిక స్థావరాలను భారత్ నాశనం చేసిన విషయం తెలిసిందే.

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం.. కరీబియన్‌లో యూపీఐ షురూ!



ఈ కబురు:ఐదు దేశాల పర్యటనలో భాగంగా ట్రినిడాడ్ అండ్ టొబాగోకు ప్రధాని మోదీ చేరుకున్నారు. ఇక్కడి ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం భారత్ ఒక అవకాశాల దేశమని, ఇక్కడి ఫలాలు అవసరంలో ఉన్న పేదవారికి అందుతున్నాయని ప్రధాని చెప్పారు. 'ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతుతన్న ఆర్థిక వ్యవస్థ భారత్. త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతున్నాం. ఈ దేశంలోని అభివృద్ధి ఫలాలు అవసరంలో ఉండే పేదవారికి అందుతున్నాయి' అని వివరించారు. అలాగే పేదవారిని ఆర్థికంగా నిలబెడితే పేదరికాన్ని నిర్మూలించవచ్చని భారత్ నిరూపించిందన్నారు. దీంతో కోట్లాది మంది ప్రజల్లో పేదరికంపై గెలవగలమనే ధైర్యం వచ్చిందన్నారు. 'ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ హబ్ భారతదేశమే. ఈ స్టార్టప్‌లలో దాదాపు సగం కంపెనీల్లో మహిళలే డైరెక్టర్లు. సుమారు 120 స్టార్టప్‌లు యూనికార్న్‌లుగా మారాయి' అని మోదీ చెప్పుకొచ్చారు. 'ఏఐ కోసం జాతీయ మిషన్, సెమీకండక్టర్, క్వాంటమ్ కంప్యూటింగ్‌లు దేశానికి కొత్త ఇంజిన్లుగా మారాయి. ఒకరకంగా చెప్పాలంటే భారత్‌లో ఇన్నొవేషన్ ఒక మాస్ మూవ్‌మెంట్‌గా మారుతోంది' అని పేర్కొన్నారు.విండీస్ బౌలర్ల కన్నా యూపీఐ ఫాస్ట్.. ఇదే సమయంలో భారత్‌లో ఉపయోగించే యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను కూడా చూపించిన మోదీ.. డిజిటల్ పేమెంట్స్‌లో ఇది విప్లవాత్మక మార్పులు తెచ్చిందని చెప్పారు. 'ప్రపంచంలో జరుగుతున్న రియల్‌టైం పేమెంట్లలో 50 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయి. దీన్ని సాధ్యం చేసిన యూపీఐని.. ఈ ప్రాంతంలో అడాప్ట్ చేసుకున్న తొలిదేశంగా నిలిచిన ట్రినిడాడ్ అండ్ టొబాగోకు ధన్యవాదాలు. దీంతో డబ్బులు పంపడం మెసేజ్ చేసినంత ఈజీ. వెస్టిండీస్ బౌలింగ్ కన్నా యూపీఐ పేమెంట్స్ వేగంగా ఉంటాయి' అంటూ మోదీ చమత్కరించారు. అలాగే మౌలిక సదుపాయాలు, డిఫెన్స్, మానుఫ్యాక్చరింగ్ విభాగాల్లో భారత్ ఎదుగుదలను కూడా వివరించారు.

# తెలంగాణను కంటిరెప్పలా కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే : హరీష్ రావు

ఈ కబురు: తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ అని ఆ పార్టీ నేత హరీష్ రావు పేర్కొన్నారు. 2005లో పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశామని హరీష్ రావు గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ ప్రాంతానికి నీటి హక్కులను కాలరాస్తాయని ఆరోపిస్తూ, కేసీఆర్ ఆదేశాల మేరకు రాజీనామాలు చేశామని అన్నారు. ఈ సంఘటన తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు.నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా తమ పార్టీ సహించదని పేర్కొన్నారు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడతామని, తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటామని, కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు తోడ్పాటు అందిస్తున్నారని ఆరోపిస్తూ.. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర దాకా తరిమికొడతామని, ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తామని హెచ్చరించారు.




# ఇరాన్ అణుకేంద్రాలపై దాడి చేసిన 'గబ్బిలం' ఎక్కడున్నట్లు?



ఈ కబురు:ఇరాన్‌లోనిఅణు స్థావరాలే లక్ష్యంగా గగన తల దాడులు చేసిన ఇజ్రాయెల్‌కుప్రత్యక్ష మద్దతిస్తూ.. కీలక మైన ఫోర్డో, నటాంజ్ అణు కేంద్రాలపై అమెరికాబంకర్ బస్టర్‌లనుప్రయోగించింది. దీని కోసం బి2 స్పిరిట్ యుద్ధ విమానాలను వినియోగించింది. ఈ ఆపరేషన్ తాజాగా కీలక మలుపుతిరిగింది. అమెరికా ప్రయోగించిన రెండు గ్రూపుల్లో ఒక గ్రూప్ తిరిగి ఎయిర్‌బేస్‌కు చేరుకోగా.. మరో గ్రూప్‌లోని ఓ విమానం ఏమైందన్న దానిపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఆపరేషన్‌లో భాగంగా జూన్ 21న అమెరికా రెండు గ్రూపులుగా మిసోరీ వైట్‌మ్యాన్ ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బి2 బాంబర్లను ప్రయోగించింది. అందులో ఒక గ్రూప్ ఇరాన్ డిఫెన్స్ సిస్టమ్‌ను తప్పుదోవ పట్టించేలా పసిఫిక్ మహా సముద్రానికి పశ్చిమభాగం వైపుగా దూసుకెళ్లింది. వెనువెంటనే బంకర్ బస్టర్లను తీసుకొని 7 స్పిరిట్ యుద్ధవిమానాలు ఫోర్డో, నటాంజ్ అణుకేంద్రాలపై దాడి చేశాయి. ఈ మేరకు యూరోఆసియన్ టైమ్స్ జూన్ 27న కథనం వెలువరించింది. ఆపరేషన్ ముగించుకొని 37 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఓ గ్రూప్ ఎయిర్‌బేస్‌కు చేరుకుంది. అయితే, రెండో గ్రూప్‌లోని ఓ విమానం ఎక్కడుందన్నదానిపై స్పష్టత కొరవడింది.అయితే, ఇది పసిఫిక్ మహా సముద్రానికి పశ్చిమంగా ప్రయాణించి.. అమెరికాకు చెందిన హవాయి ద్వీపంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. స్థానిక డేనియల్ కె. ఇనోవ్‌యే ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దిగినట్లు చెబుతున్నప్పటికీ స్పష్టమైన ఆధారాలు లేవు. అంతేకాకుండా బి2 విమానాన్ని అటువైపుగా ఎందుకు మళ్లించాల్సి వచ్చిందన్నదానిపై కారణాలు తెలియరాలేదు. ఇంతకూ అది పునర్వినియోగానికి సిద్ధంగా ఉందా? లేదంటే వ్యవస్థలన్నీ విఫలమయ్యాయా? అన్నదానిపైనా స్పష్టత లేదు. మరోవైపు ఇరాన్ భూభాగంలోనే ఇది కుప్పకూలిపోయిందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.ఒకవేళ బి2 బాంబర్ హవాయిలో అత్యవసర ల్యాండింగ్ అయినట్లయితే.. ఇదే తొలిసారి కాదు. 2023 ఏప్రిల్‌లో హికామ్ ఎయిర్ పోర్టులో ఈ యుద్ధవిమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అంతేకాకుండా మిసోరీ ఎయిర్‌బేస్‌లో 2022లో జరిగిన ప్రమాదంతో వీటి వాడకాన్ని అప్పట్లో అమెరికా తాత్కాలికంగా నిలిపివేసింది. బి2 బాంబర్లకు సంబంధించి అతిపెద్ద ప్రమాదం 2008లో చోటు చేసుకుంది. గువాంలోని అండర్సన్ ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే 'స్పిరిట్ ఆఫ్ కన్సాస్' అనే యుద్ధవిమానం క్రాష్ అయ్యి.. పూర్తిగా ధ్వంసమైంది. అయితే, అందులోని సిబ్బంది మాత్రం చాకచక్యంగా తప్పించుకున్నారు.

# స్టాక్ మార్కెట్లోకి చిల్లర విసిరి.. రూ.43 వేల కోట్లు వెనకేసుకొంది..!

**ఇంటర్నెట్‌డెస్క్:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఉన్న చిన్న పాటి లొసుగులను ఆధారంగా చేసుకొని అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ భారత మార్కెట్లో భారీ మొత్తాన్ని వెనకేసుకొంది. ఈవిషయం బయటపడటంతో సెబీ స్పందించి ఆ సంస్థ సంపాదించిన లాభం మొత్తాన్ని ఎస్క్రో అకౌంట్‌స్‌లో జమ చేయాలని ఆదేశించింది. కానీ, భారత మార్కెట్లోని బలహీనతను జేన్ స్ట్రీట్ ఉదంతం మరోసారి బయటపెట్టింది.




సాధారణంగా క్యాష్ మార్కెట్లలో షేర్ల ధర స్వల్ప పెరుగుదల.. అదే షేరు ఆప్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపుతుంది. దీంతోపాటు మార్కెట్ సూచీల్లో భాగమైన షేర్ల ధరలు క్యాష్, ఫ్యూచర్స్‌లో పెరిగినా.. తగ్గినా సదరు ఇండెక్స్ ఆప్షన్స్ విలువలో ఎక్కువ మార్పులు చోటు చేసుకొంటాయి. ఈ విషయాన్ని గ్రహించిన జేన్ స్ట్రీట్ కొన్నిరకాల వ్యూహాలను సిద్ధం చేసుకొని భారత మార్కెట్లో ట్రేడింగ్ చేసింది. 2023 జనవరి నుంచి 2025 మార్చి 31 వరకు రూ.43,289 కోట్ల లాభం సంపాదించింది. వీటిల్లో లోపాలను వాడుకొని కేవలం 21 రోజుల్లో సంపాదించిన మొత్తం రూ.4,843 కోట్లుగా సెబీ ఇప్పటివరకు తేల్చింది. తాజాగా సెబీ 2024 జనవరి 17వ తేదీ సహా మరో 14 బ్యాంక్ నిఫ్టీ ఎక్స్‌పైరీ డేట్లలో జేన్ స్ట్రీట్ అనుసరించిన విధానాలను విశ్లేషించింది.

స్టాక్ మార్కెట్లో వివిధ రంగాల సూచీలను క్యాష్, ఫ్యూచర్స్, ఆప్షన్స్ మార్కెట్లో ట్రేడింగ్ చేస్తారు. ప్రతి రంగంలో బలమైన కంపెనీల షేర్లను సమ్మిళితం చేసి.. ఆ సెక్టార్ సూచీని రూపొందిస్తారు. వీటిల్లోని షేర్లు మారుతూ ఉంటాయి. ఇక ఆ కంపెనీల క్యాష్, ఫ్యూచర్స్ మార్కెట్లలో ఆ షేర్లు పెరగడం, తగ్గడం జరిగినప్పుడు.. అవి సూచీల ఆప్షన్ల విలువల్లో భారీగా మార్పులు తీసుకొస్తాయి. దీంతో ఒక కంపెనీ షేర్లను పెంచడం, తగ్గించడం చేసి.. దాని ఆధారంగా ఆప్షన్స్ సూచీల ట్రేడింగ్ చేశారు.

ఈ రకంగా ట్రేడింగ్‌లు చేసేందుకు దేశంలో జేన్ స్ట్రీట్ ఆసియా ట్రేడింగ్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఇండియా ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఆసియా ఎల్‌ఎల్‌సీ అనే సంస్థలను రిజిస్టర్ చేసి వాడుకొంది. ఒక సంస్థ క్యాష్, ఫ్యూచర్ మార్కెట్లలో ఆర్డర్లు పెట్టడం, లావాదేవీలు చేయడం చేస్తుంటే.. అదే సమయంలో మరో సంస్థ ఆప్షన్స్ మార్కెట్లో దానికి అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించేదని గుర్తించారు.

**తొలి వ్యూహం ఇలా..**

బ్యాంక్ నిఫ్టీని ఎక్స్‌పైరీ రోజు ఉదయాన్నే తొలుత ఆ సూచీలో ఉన్న కీలక సంస్థల స్టాక్స్, ఫ్యూచర్స్‌లో భారీఎత్తున కొనుగోలు చేస్తుంది.

అదే రోజు ఉదయం బ్యాంక్ నిఫ్టీ సూచీని ఆప్షన్స్ మార్కెట్లో సెల్ చేస్తుంది.

ఆ రోజు మధ్యాహ్నం బ్యాంక్ నిఫ్టీలోని కంపెనీల స్టాక్, ఫ్యూచర్స్‌ను దూకుడుగా విక్రయిస్తుంది.

క్యాష్ మార్కెట్లో ఆ కంపెనీల షేర్ల అమ్మకాలతో ఆప్షన్స్‌లో బ్యాంక్ నిఫ్టీ షార్ట్ పొజిషన్ల విలువ భారీగా పెరుగుతుంది. తేలిగ్గా ఆ పొజిషన్ల నుంచి లాభాల్లో బయటకు వచ్చేస్తుంది.

**రెండో వ్యూహం..**

మార్కెట్ చివరి రెండు గంటల్లో స్టాక్స్, ఫ్యూచర్స్, బ్యాంక్ నిఫ్టీ ఫ్యూచర్లను భారీగా విక్రయిస్తుంది.

చివర్లో బ్యాంక్ నిఫ్టీ ఆప్షన్స్‌లో షార్ట్ పొజిషన్లలో ఉంటుంది. దీంతో మంచి లాభాల్లో సాఫ్ట్ క్లోజ్ చేస్తుంది.

**మూడో వ్యూహం..**

చివరి రెండు గంటల్లో నిఫ్టీ సూచీలో కీలకమైన షేర్లే పెద్దమొత్తంలో కొనుగోలు చేస్తుంది.

అదే సమయంలో నిఫ్టీ సూచీ ఆప్షన్స్‌లో లాంగ్ పొజిషన్ తీసుకొంటుంది. నిఫ్టీలోని షేర్ల విలువ పెరగడంతో.. సూచీ ఆప్షన్స్ భారీగా పెరిగి లాభాలు వస్తాయి.

**జేన్ స్ట్రీట్ ఎంత సంపాదించింది..**

సెబీ లెక్కల ప్రకారం జేన్ స్ట్రీట్ కేవలం 21 రోజుల్లోనే రూ.4,843 కోట్లు లాభం సంపాదించింది. ఇక జనవరి 2023 నుంచి మార్చి 2025 మధ్యలో దాదాపు రూ.43,289 కోట్లు ఆప్షన్స్‌లో సంపాదించింది. అయితే ఆప్షన్స్‌లో రూ.7,208 కోట్లు, ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.288 కోట్లు క్యాష్ మార్కెట్లో పోగొట్టుకొంది.




## ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు ఉందా..? జులై 15 నుంచి ఈ రూల్స్ మారుతున్నాయ్..!

ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులను వినియోగిస్తున్న వారికి అలర్ట్..! ఎంపిక చేసిన కార్డుల్లో బ్యాంకు కొన్ని కీలక మార్పులు చేసింది. జులై 15 నుంచి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. దీంతో బిల్లు చెల్లింపులు ( భారం కానున్నాయి. అటు కొన్ని ప్రయోజనాల్లోనూ కోత పడనుంది.

**మారనున్న కనీస చెల్లింపు మొత్తం లెక్క..**

చాలా మంది కార్డు వినియోగదారులు ఆలస్య రుసుమును తప్పించుకునేందుకు బిల్లులో కొంత మొత్తాన్ని చెల్లిస్తుంటారు. దీన్నే కనీస చెల్లింపు మొత్తం (మినిమమ్ అమౌంట్ డ్యూ) అంటారు. జులై 15 నుంచి ఈ కనీస మొత్తం లెక్కించే విధానం మారనుంది.

ఇకపై కనీస చెల్లింపు మొత్తాన్ని లెక్కించేటప్పుడు.. జీఎస్‌టీ, ఈఎంఐ, ఫీజులు, ఇతర ఛార్జీలతో పాటు మిగతా ఔట్‌స్టాండింగ్‌పై 2 శాతాన్ని కలపనున్నారు. సులువుగా చెప్పాలంటే.. కనీస చెల్లింపు మొత్తాన్ని ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. లేదంటే బకాయిలు పెరుగుతుంటాయి. దీని వల్ల వడ్డీ ఎక్కువగా కట్టాల్సి ఉంటుంది.

**చెల్లింపు సర్దుబాటు ఇలా..**

కార్డు వినియోగదారులు చెల్లించే మొత్తాన్ని సర్దుబాటు చేసే విధానం కూడా జులై 15 నుంచి మారనుంది. ఇక నుంచి మీరు చేసే ఏ చెల్లింపు లైనా.. మొదట జీఎస్‌టీ కింద తీసుకుంటారు. ఆ తర్వాత ఈఎంఐ, అనంతరం ఛార్జీలు, ఫైనాన్స్ ఛార్జీలు, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ కింద సర్దుబాటు చేస్తారు. చివరకు రిటైల్ షాపింగ్ కోసం చేసిన ఖర్చులు లేదా నగదు విత్‌డ్రా చేసుకున్న మొత్తానికి తీసుకుంటారు. అంటే.. మీరు ఛార్జీలు గానీ, వడ్డీ గానీ చెల్లించకపోయి ఉంటే.. ముందు మీరు చేసే చెల్లింపుల్లో నుంచి వాటిని కట్ చేసుకుంటారు. అప్పుడు మీరు బిల్లులో కొంత మొత్తమే చెల్లించినట్లయితే మీపై అదనంగా వడ్డీ భారం పడుతుంది.

**ఆ ప్రమాద బీమా ఎత్తివేత..**

ఇక ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల్లో మరో పెద్ద మార్పు రానుంది. ఆగస్టు 11 నుంచి ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై కాంప్లిమెంటరీ ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌ను ఎత్తివేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని కార్డులపై ఈ బీమా రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉండగా.. త్వరలోనే దీన్ని బ్యాంకు నిలిపివేయనుంది.

యూకో బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, పీఎస్‌బీ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, కేవీబీ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, కేవీబీ ఎస్‌బీఐ సిగ్నేచర్ కార్డ్, అలహాబాద్ బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ఎలైట్, యూకో బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, పీఎస్‌బీ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, సౌత్ ఇండియన్ బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్, కర్ణాటక బ్యాంక్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్ వంటి కార్డుల్లో ఈ సదుపాయాన్ని ఎత్తివేస్తున్నారు.

**గమనిక:** క్రెడిట్ కార్డు తీసుకునేటప్పుడు వినియోగదారులు అన్ని నిబంధనలను జాగ్రత్తగా సరిచూసుకోవాలి. బ్యాంకులు ఇచ్చే అప్‌డేట్లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. లేదంటే ఎక్కువ మొత్తం వడ్డీ భారం పడే ప్రమాదం ఉంటుంది.

## ‘ఆర్‌కామ్’తో సంబంధం లేదు: అంబానీ కంపెనీలు

**రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) ఖాతాను ఫ్రాడ్ అకౌంటుగా ఎస్‌బీఐ వర్గీకరించడమనేది తమ వ్యాపారాలపై ఎలాంటి ప్రభావమూ చూపదని అనిల్ ధీరుభాయ్ అంబానీ గ్రూప్‌లో (అడాగ్) భాగమైన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ స్పష్టం చేశాయి. ఆర్‌కామ్‌తో తమకెలాంటి వ్యాపార, ఆర్థిక సంబంధాలు లేవని, తమ రెండు సంస్థలు వేర్వేరుగా లిస్టెడ్ కంపెనీలుగా కార్యకలాపాలు సాగిస్తున్నాయని స్టాక్ ఎక్స్ఛేంజీలకు విడివిడిగా తెలిపాయి.**

**ఈ నేపథ్యంలో ఆర్‌కామ్‌పై ఎలాంటి చర్యలు తీసుకున్నా తమ గవర్నెన్స్, మేనేజ్‌మెంట్, కార్యకలాపాలు,**




**ఉద్యోగులు, షేర్‌హోల్డర్లపై ఎలాంటి ప్రభావమూ ఉండదని వివరించాయి. రుణాల మళ్లింపు ఆరోపణలతో ఆర్‌కామ్ ఖాతాను ఫ్రాడ్ అకౌంటుగా వర్గీకరించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నిర్ణయించిన సంగతి తెలిసిందే.**

**ఎస్‌బీఐ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కి ఇచ్చిన రుణాల్లో నిబంధనల ఉల్లంఘన, నిధుల దుర్వినియోగం వంటి అంశాలు కనిపించాయని పేర్కొంది.**

**మొత్తం రూ.31,580 కోట్ల రుణాల్లో సుమారు రూ.13,667 కోట్లు ఇతర రుణాల చెల్లింపులకు, రూ.12,692 కోట్లు సంబంధిత సంస్థలకు మళ్లించారని తెలిపింది.**

## ట్రేడ్ డీల్‌పై మదుపర్ల దృష్టి.. మార్కెట్లకు స్వల్ప లాభాలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్‌అమెరికా ట్రేడ్ డీల్ వార్తలపై దృష్టిపెట్టిన మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో నేటి ట్రేడింగ్‌లో తీవ్ర ఊగిసలాటకు గురైన సూచీలు చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,450 మార్క్ దాటింది.

ఈ ఉదయం 83,306.81 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే ఒత్తిడికి గురైంది. ఒక దశలో 83,015.83 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివర్లో కాస్త కోలుకుంది. మార్కెట్ ముగిసే సమయానికి 193.42 పాయింట్లు లాభపడి 83,432.89 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 25,331.65 25,470.25 మధ్య కదలాడింది. చివరకు 55.70 పాయింట్లు పెరిగి 25,461 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.38గా స్థిరపడింది.

ఆటోమొబైల్, టెలికాం, లోహ రంగాలు మినహా మిగతా అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఫార్మా, చమురు, ఐటీ, రియల్టీ, మీడియా రంగ సూచీలు



0.4 నుంచి 1 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా.. ట్రెంట్, టాటా స్టీల్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా పెరిగాయి

## రూ.7.5 కోట్ల కారు.. బడా బిజినెస్‌మ్యాన్ కక్కుర్తి..



రోడ్ ట్యాక్స్ చెల్లించకుండా బెంగళూరు వీధుల్లో తిరుగుతున్న ఫెరారీ లగ్జరీ సూపర్ కారును ప్రాంతీయ రవాణా కార్యాలయ అధికారులు పట్టుకున్నారు. ట్యాక్స్ కడతావా.. సీజ్ చేయమంటావా అని అధికారులు పట్టుబట్టడంతో కారు యజమాని రూ.1.42 కోట్లు చెల్లించాల్సి వచ్చింది.రూ.7.5 కోట్ల విలువైన బ్రైట్ రెడ్ ఫెరారీ ఎస్ఎఫ్ 90 స్ట్రాడేల్ కారు కొన్ని నెలలుగా బెంగళూరు వీధుల్లో షికారు చేస్తోంది. ఈ లగ్జరీ కారు మహారాష్ట్రలో రిజిస్టర్ అయిందని, అలాంటి వాహనాలపై అక్కడ లైఫ్‌టైమ్ ట్యాక్స్ రూ.20 లక్షలు ఉంటుందని టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం తెలిపింది. ‘మహారాష్ట్రలో ఇలాంటి కార్లపై పన్ను రూ.20 లక్షలు కాగా, కర్ణాటకలో ఇది దాదాపు రూ.1.5 కోట్లు. ఈ వాహనం రెండేళ్ల క్రితం మహారాష్ట్రలో రిజిస్టర్ అయింది’ అని రవాణా అధికారిని ఉటంకిస్తూ పేర్కొంది.జయనగర్ ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టీవో) అధికారులు నగరంలో తరచూ కనిపిస్తున్న ఫెరారీ కారుపై నిఘా పెట్టి పట్టుకున్నారు. డాక్యుమెంట్లు ఇంట్లో ఉన్నాయని డ్రైవర్ తొలుత చెప్పాడు. కారు రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన అధికారులు కర్ణాటక పన్ను చెల్లించకుండా 18 నెలలకు పైగా బెంగళూరులో ఈ వాహనం తిరుగుతున్నట్లు గుర్తించారు. ఏం చేయాలని అధికారులు తమ ఉన్నతాధికారులను సంప్రదించగా బకాయిలు చెల్లించకపోతే వాహనాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. దీంతో ఫెరారీ కారు యజమాని అదే రోజు పన్నులు, జరిమానాల రూపంలో రూ.1.4 కోట్లు చెల్లించాడు.

కాగా ఈ ఖరీదైన ఫెరారీ కారు యజమాని ఓ బడా వ్యాపారవేత్త. దేశంలోని 55 నగరాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ వ్యాపారవేత్త తక్కువ పన్ను రేటు కారణంగా మహారాష్ట్రలో తన ఫెరారీ కారును రిజిస్టర్ చేయించుకుని బెంగళూరులో తిప్పుతున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, కర్ణాటక నిబంధనల ప్రకారం ఆ రాష్ట్రంలో ఏడాదికి పైగా బయటి రాష్ట్రాల వాహనాలను ఉపయోగించే వారు ఇక్కడ లైఫ్‌టైమ్ రోడ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. పన్ను ఎగవేతకు పాల్పడిన లగ్జరీ కార్ల యజమానులపై బెంగళూరు ఆర్టీవో అధికారులు చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి కాదు. గత మార్చిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో కర్ణాటక వెలుపల రిజిస్టర్ అయిన హై ఎండ్ వాహనాల నుంచి రూ.40 కోట్ల బకాయిలు వసూలు చేశారు.

## నెలకు రూ.10 వేలతో రూ.26 లక్షలు.. LIC నుంచి కొత్త సేవింగ్స్ ప్లాన్!

ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) కొత్త సేవింగ్ ప్లాన్లను తీసుకొచ్చింది. నవ జీవన్ శ్రీ, నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం పేరుతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఈ రెండూ నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, లైఫ్, ఇండివిద్యువల్ సేవింగ్ ప్లాన్స్. నేటి నుంచి (జులై 4) వచ్చే ఏడాది మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని ఎల్ఐసీ పేర్కొంది. తమ పెట్టుబడికి భద్రత, వడ్డీతో పాటు బీమా కవరేజీ కోరుకునే వారి కోసం ఈ ప్లాన్లు ఉంటాయని సంస్థ చెబుతోంది.




**ఎల్ఐసీ నవ జీవన్ శ్రీ- సింగిల్ ప్రీమియం (ప్లాన్ నం.911)**

ఒకేసారి పెట్టుబడి పెట్టాలనుకొనే వారి కోసం ఎల్ఐసీ ఈ సింగిల్ ప్రీమియం ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ పాలసీ చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు ఎవరైనా తీసుకోవచ్చు. 30 రోజుల నుంచి 60 ఏళ్ల (ఆప్షన్2లో 40 ఏళ్లు) వయసు నిండిన వారి పేరిట ఈ పాలసీ కొనుగోలు చేయొచ్చు.

మెచ్యూరిటీకి కనిష్ఠ వయసు 18 ఏళ్లు కాగా.. గరిష్ఠ వయసు 75 ఏళ్లు (ఆప్షన్2లో 60ఏళ్లు)గా నిర్ణయించారు.కనీస పాలసీ వ్యవధి 5 ఏళ్లు, గరిష్ఠంగా 20 ఏళ్లుగా నిర్ణయించారు. కనీస హామీ మొత్తాన్ని (సమ్ అష్యూర్డ్)రూ.1 లక్షగా ఎల్ఐసీ పేర్కొంది. గరిష్ఠ మొత్తంపై పరిమితి లేదు.ఆప్షన్1 కింద డెత్ బెనిఫిట్ కింద సింగిల్ ప్రీమియానికి 1.25 రెట్లు లేదా బేసిక్ సమ్ అష్యూర్డ్‌లో ఏది ఎక్కువైతే అది లభిస్తుంది. ఆప్షన్2 కింద సింగిల్ ప్రీమియానికి 10 రెట్లు రిస్క్ కవరేజీ ఉంటుంది.మీరు చేసిన పెట్టుబడికి గ్యారెంటీ అడిషన్ జోడిస్తారు. ప్రతి వెయ్యి రూపాయలకు రూ.85 చొప్పున గ్యారెంటీ అడిషన్ జోడిస్తారు. పాలసీ చెల్లుబాటులో ఉన్నంత కాలం ఆ మొత్తం లభిస్తుంది.ఎల్ఐసీ యాక్సిడెంట్ డెత్ అండ్ డిజేబిలిటీ రైడర్, న్యూటర్మ్ అష్యూరెన్స్ రైడర్ వంటివి జోడించుకోవచ్చు.

మెచ్యూరిటీ మొత్తం లేదా పాలసీ హోల్డర్‌కు రిస్క్ జరిగినా ఎల్ఐసీ నుంచి వచ్చే మొత్తాన్ని ఒకేసారి లేదా నెల/ మూడు నెలలు/ ఆరు నెలలు/ వార్షిక ప్రాతిపదికన తీసుకోవచ్చు.ఈ పాలసీని ఒక ఉదాహరణతో చూద్దాం.. 18 ఏళ్ల వయసున్న A అనే వ్యక్తి ఐదేళ్ల పాలసీ కాలానికి రూ.5 లక్షల సమ్ అష్యూర్డ్‌తో పాలసీ తీసుకున్నారనుకుందాం. ఆప్షన్1 కింద సింగిల్ ప్రీమియం కింద అంటే ఒకేసారి రూ.5,39,325 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదికి రూ.42,500 చొప్పున గ్యారెంటీ అడిషన్‌గా లభిస్తుంది. అలా ఐదేళ్ల కాలానికి రూ.2.12 లక్షలు వస్తుంది. ఐదో ఏడాది సమ్ అష్యూర్డ్+ గ్యారెంటీ అడిషన్ కలిపి మెచ్యూరిటీ కింద రూ.7,12,500 లభిస్తుంది. ఒకవేళ పాలసీ కాలంలో రిస్క్ జరిగితే గరిష్ఠంగా రూ.9.17 లక్షలు ఎల్ఐసీ చెల్లిస్తుంది.

**ఎల్ఐసీ నవ జీవన్ శ్రీ (ప్లాన్ నం.912)**

ఎల్ఐసీ జీవన్ శ్రీ పేరుతో తీసుకొచ్చిన మరో ప్లాన్ ఇది. ఒకసారి కాకుండా విడతల వారీగా చెల్లించే వెసులుబాటు ఉంటుంది.ఈ పాలసీకి రూ.5 లక్షలు మినిమమ్ సమ్ అష్యూర్డ్‌గా నిర్ణయించారు. గరిష్ఠ మొత్తంపై పరిమితి లేదు.

ఈ ప్లాన్‌లో చేరాలంటే కనీస వయసు 30 రోజులు, గరిష్ఠ వయసు 75 ఏళ్లుగా నిర్ణయించారు. మెచ్యూరిటీకి 18 ఏళ్లు, గరిష్ఠ వయసు 75 ఏళ్లుగా నిర్ణయించారు.6, 8, 10, 12 ఏళ్ల ప్రీమియం చెల్లింపు వ్యవధితో ఈ పాలసీ లభిస్తుంది. మీరెంచుకున్న కాలవ్యవధి ఆధారంగా ప్రీమియం మొత్తం ఆధారపడి ఉంటుంది.పాలసీ టర్మ్‌ను కనీసం 10 ఏళ్లుగా నిర్ణయించారు. ఆపై 15, 16, 20 ఏళ్లు.. ఇలా మీ అవసరాలకు అనుగుణంగా పాలసీ టర్మ్‌ను ఎంచుకోవచ్చు.

పాలసీ టర్మ్‌ను బట్టి గ్యారెంటీడ్ అడిషన్స్ లభిస్తాయి. 1013 ఏళ్ల కాలానికి 8.50%, 1417 ఏళ్ల కాలానికి 9%, 1820 ఏళ్ల కాలవ్యవధిపై 9.50% చొప్పున గ్యారెంటీడ్ అడిషన్స్ అందిస్తారు.ఇందులో కూడా ఆప్షన్1, ఆప్షన్2 ఉంటాయి. ఆప్షన్ 1 కింద కనీస హామీ మొత్తం+ వార్షిక ప్రీమియానికి 7 రెట్లు (ఏది ఎక్కువైతే అది) డెత్ బెనిఫిట్ కింద లభిస్తాయి. ఆప్షన్2 కింద వార్షిక ప్రీమియానికి 10 రెట్లు+ బేసిక్ సమ్ అష్యూర్డ్ లభిస్తాయి.ఎల్ఐసీ యాక్సిడెంటల్ డెత్ అండ్ డిజేబిలిటీ బెనిఫిట్ రైడర్, యాక్సిడెంట్ బెనిఫిట్ రైడర్, న్యూటర్మ్ అష్యూరెన్స్ రైడర్, ప్రీమియం వెయివర్ బెనిఫిట్ రైడర్‌ను జోడించుకోవచ్చు.మెచ్యూరిటీ మొత్తం లేదా పాలసీ హోల్డర్‌కు రిస్క్ జరిగినా ఎల్ఐసీ నుంచి వచ్చే మొత్తాన్ని ఒకేసారి లేదా నెల/మూడు నెలలు/ఆరు నెలలు/వార్షిక ప్రాతిపదికన తీసుకోవచ్చు.నెలవారీ, మూడు నెలలకు, ఆరు నెలలకు, వార్షిక ప్రాతిపదికన ప్రీమియం చెల్లింపు ఆప్షన్లు లభిస్తాయి.ఈ పాలసీ ప్రయోజనాలను ఉదాహరణతో చూద్దాం.. A అనే వ్యక్తి రూ.10 లక్షల సమ్ అష్యూర్డ్ మొత్తంతో 20 ఏళ్ల పాలసీ టర్మ్‌కు పాలసీ తీసుకున్నారనుకుందాం. ఆప్షన్ 2, 10 ఏళ్లు ప్రీమియం చెల్లింపు వ్యవధి ఎంచుకుంటే ఏడాదికి రూ.1,10,900 చెల్లించాల్సి ఉంటుంది. నెలవారీ అయితే రూ.10వేలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. పదేళ్ల కాలానికి చెల్లించే మొత్తం రూ.11,09,000 (రూ.11లక్షలు) అవుతుంది. పాలసీ టర్మ్ 20 ఏళ్లు కాబట్టి రూ.16,58,786 గ్యారెంటీడ్ అడిషన్స్ (9 శాతం చొప్పున) కింద లభిస్తాయి. మొత్తంగా మెచ్యూరిటీ మొత్తం కింద రూ.26,58,787 (చెల్లించిన మొత్తం+ గ్యారెంటీడ్ అడిషన్స్) లభిస్తుంది. పాలసీ సమయంలో ఏదైనా రిస్క్ జరిగితే బీమా కూడా లభిస్తుంది

# ఓటీటీలోకి సైన్స్ ఫిక్షన్ మూవీ.. 'కలియుగం' స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




శ్రద్ధా శ్రీనాథ్ , కిశోర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ మూవీ 'కలియుగం' . ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'సన్‌నెక్స్ట్' లో ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2064లో ప్రపంచం ఎలా ఉంటుందన్న ఐడియాతో దర్శకుడు ప్రమోద్ సుందర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. థియేటర్లలో మేలో విడుదలైంది. 2064లో ధనవంతులు ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారు. అందులో అడుగుపెట్టాలని మిడిల్‌క్లాస్ వారు కొందరు కలలు కంటుంటారు. అలా వెళ్లిన శక్తి, భూమి అనే ఇద్దరు వ్యక్తుల పరిస్థితేంటి? అన్నది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. జయప్రకాశ్ రెడ్డి, మీనాక్షి దినేశ్ జంటగా నటించిన కన్నడ సినిమా 'కర్కి' . పవిత్రన్ తెరకెక్కించిన ఈ డ్రామా మూవీ కూడా 'సన్‌నెక్స్ట్'లో ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

**రివ్యూ: గుడ్ వైఫ్.. ప్రియమణి నటించిన లీగల్ డ్రామా సిరీస్ ఎలా ఉంది?**

స్ట్రీమింగ్ అవుతున్న చిత్రాలు..

ఈ వారాంతం ప్రేక్షకులకు వినోదం పంచేందుకు ఇప్పటికే రెండు సినిమాలు ఇదే ఓటీటీలో రిలీజ్ అయ్యాయి. అవే.. 'జగమెరిగిన సత్యం' 'మద్రాస్ మ్యాట్నీ' . అవినాశ్ వర్మ, ఆద్యా రెడ్డి జంటగా తిరుపతి పాలే తెరకెక్కించిన రొమాంటిక్ థ్రిల్లర్ 'జగమెరిగిన సత్యం'. మధ్యతరగతి కుటుంబం ఇతివృత్తంగా రూపొందిన సినిమా 'మద్రాస్ మ్యాట్నీ'. సత్యరాజ్, కాళీ వెంకట్ తదితరులు నటించారు.

# భారత్‌లో అత్యంత ఖరీదైన చిత్రం ఇదే.. ఆ తర్వాతే ప్రభాస్ 'కల్కి'



బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న 'రామాయణ' సినిమా గురించి ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయంటూ గ్రాఫిక్స్ వర్క్‌పై ప్రశంసలు అందుతున్నాయి. ఈ మూవీ భారతదేశంలోనే అత్యంత ఖరీదైనదిగా రికార్డ్ నెలకొల్పనుంది. మానవ సమాజ గతినే ప్రభావితం చేసిన ఒక మహత్తర కావ్యం రామాయణం. ఈ కావ్యాన్ని ఆధారం చేసుకుని ఇప్పటికే పలు సినిమాలు వచ్చాయి. కానీ, గ్రాఫిక్స్ వర్క్ ప్రధాన బలంగా ఒక అద్భుతాన్ని దర్శకుడు నితేశ్ తివారీ వెండితెరపై చూపించనున్నాడు. రామాయణం మధురమైన కథ. ఎన్నిసార్లు రామాయణం చదివినా, విన్నా కొత్తగా అనిపిస్తుంది. అందుకే ఇప్పటికే పలుమార్లు సినిమాగా వెండితెరపై మెరిసింది. ఇప్పుడు మరోసారి బాలీవుడ్‌లో 'రామాయణ' పేరుతో అత్యంత భారీ బడ్జెట్ పేరుతో సినిమా వస్తుంది.

**భారతీయ సినీ చరిత్రలో అత్యంత బడ్జెట్ చిత్రంగా 'రామయణ'**

అన్ని యుద్ధాల్ని అంతం చేసే యుద్ధం మొదలైందని తాజాగా విడుదలైన రామయణ గ్లింప్స్‌లో మేకర్స్ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ చిత్రంతో బాక్సాఫీస్ రికార్డ్‌లు అన్నీ అంతం కావడమే కాకుండా కొత్త రికార్డ్ మొదలైంది. రామయణ పార్ట్ 1 కోసం ఏకంగా రూ. 835 కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా 'రామాయణ' చరిత్ర సృష్టించింది. రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాయి. ఇప్పటివరకు అత్యధిక బడ్జెట్ చిత్రాలుగా నిలిచిన కల్కి 2898 ఏడీ (రూ. 600 కోట్లు), ఆర్‌ఆర్‌ఆర్ (రూ. 550 కోట్లు), ఆదిపురుష్ (రూ. 550 కోట్లు) వంటి చిత్రాలను రామాయణ అధిగమించింది.

భారీ తారాగణం

రామాయణ సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్, సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తున్నారు. లంకాధిపతి రావణుడి పాత్రలో 'కేజీఎఫ్' ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించనున్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. దంగల్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నితేశ్ తివారీ దర్శకత్వంలో ఈ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కుతుంది.

**ఎనిమిది ఆస్కార్ అవార్డ్స్ అందుకున్న సంస్థతో మ్యాజిక్**

ఈ మూవీ కోసం ఉత్కంఠభరితమైన విజువల్ ఎఫెక్ట్‌లను మేకర్స్ అందించనున్నారు. అందు కోసం కోట్ల రూపాయలే ఖర్చుచేస్తున్నారు. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన బ్రిటిష్‌ఇండియన్ VFX కంపెనీ ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుంది. ఈ సంస్థ ఇప్పటికే ఉత్తమ విజువల్ ఎఫెక్ట్‌స్‌కు గాను ఎనిమిది ఆస్కార్ అవార్డ్‌లను గెలుచుకుంది. ఆపై ఈ మూవీకి హాలీవుడ్ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మెర్ పనిచేస్తున్నారు. ఆయన గ్లాడియేటర్, ఇంటర్ స్టెల్లర్, ది లయన్ కింగ్, డ్యూన్ వంటి టాప్ చిత్రాలకు సంగీతం అందించారు. ఆర్ రెహమాన్ కూడా రామయణ చిత్రానికి సంగీతంలో భాగం పంచుకోవడం విశేషం

# పుష్ప-2 రేంజ్‌లో మాస్ సాంగ్.. వైరల్ అవుతోన్న శ్రీలీల!



గాలి జనార్దన రెడ్డి కుమారుడు కిరీటి హీరోగా నటిస్తోన్న చిత్రం జూనియర్. ఈ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల కనిపించనుంది. రాధాకృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే రిలీజైన సాంగ్, టీజర్‌కు ఆడియన్స్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇక సినిమా రిలీజ్ తేదీ దగ్గర పడడంతో వరుస అప్‌డేట్‌స్‌తో మేకర్స్ అలరిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే జూనియర్ మూవీ నుంచి మరో లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. వైరల్ వయ్యారి అంటూ సాగే మాస్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటలో శ్రీలీల మరోసారి తనదైన డ్యాన్స్‌తో అదరగొట్టినట్లు తెలుస్తోంది. పుష్ప 2లో ఐటమ్ సాంగ్ రేంజ్‌లో శ్రీలీల అలరించినట్లు వీడియో చూస్తే అర్థమవుతోంది. తాజాగా విడుదలైన పాట మాస్ ఆడియన్స్‌ను ఊపేస్తోంది. కాగా.. ఈ పాటను కల్యాణ్ చక్రవర్తి రాయగా.. హరిప్రియ, దేవిశ్రీ ప్రసాద్ ఆలపించారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తోన్న సంగతి తెలిసిందే.

## ఎంతో ఆసక్తిగా ఉన్నాను.. ఎస్ఎస్ఎంబీ29 పై

# ప్రియాంక చోప్రా కామెంట్!



కథానాయకుడు మహేశ్‌బాబు .. దర్శకుడు రాజమౌళి కలయికలో 'ఎస్ఎస్ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా ముస్తాబవుతున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రియాంక చోప్రా ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో ఆమెకు సంబంధించిన ప్రతి ఇంటర్వ్యూ వైరల్‌గా మారుతోంది. తాజాగా ప్రియాంక ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడిన మాటలను మహేశ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. తాను ప్రస్తుతం ఓ ఇండియన్ సినిమాలో నటిస్తున్నట్లు చెప్పిన ఆమె ఆ ప్రాజెక్ట్ కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

వివాహం అనంతరం హాలీవుడ్‌లో స్థిరపడిన ప్రియాంక తాను ఇక్కడి సినిమాలను మిస్ అవుతున్నట్లు చెప్పారు. "నేను ఇండియాను, హిందీ సినిమాలను మిస్ అవుతున్నాను. ఈ సంవత్సరం ఓ భారతీయ సినిమాలో నటిస్తున్నాను. ఆ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇండియన్ ఆడియన్స్ నాపై చూపే ప్రేమ ఎంతో విలువైనది. అది ఎల్లప్పుడూ ఇలానే కొనసాగుతుందని ఆశిస్తున్నాను" అని చెప్పారు. దీంతో ప్రియాంక 'ఎస్ఎస్ఎంబీ29' గురించి మాట్లాడిందంటూ అభిమానులు ఆనందిస్తున్నారు.

ఎస్ఎస్ఎంబీ29 విషయానికొస్తే.. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉంది. అటవీ నేపథ్యంలో సాగే కథతో ప్రపంచాన్ని చుట్టేసే సాహస ప్రయాణంగా ఈ సినిమాని సిద్ధం చేస్తున్నారు రాజమౌళి. ఇందులో మహేశ్ మునుపెన్నడూ చేయని ఓ విభిన్నమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో ప్రేక్షకుల్ని అలరించనున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో తెలిపారు.

# రివ్యూ: తమ్ముడు.. నితిన్ ఖాతాలో హిట్ పడిందా?

**చిత్రం: తమ్ముడు; నటీనటులు: నితిన్, సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవ్, శ్వాసిక, హరితేజ తదితరులు; సంగీతం: బి.అజనీష్ లోకనాథ్; ఎడిటింగ్: ప్రవీణ్ పూడి; సినిమాటోగ్రఫీ: కె.వి.గుహన్, సమీర్‌రెడ్డి, సేతు; నిర్మాత: రాజు-శిరీష్; రచన, దర్శకత్వం: వేణు శ్రీరామ్; విడుదల: 04-07-2025**




సుదీర్ఘ కెరీర్ ఉన్నా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్న కథానాయకుల్లో నితిన్ ఒకరు. ఆయన నటించిన తాజా చిత్రమే 'తమ్ముడు' . 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండటం, దిల్ రాజు నిర్మాత కావడం, లయ కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. మరి వాటిని 'తమ్ముడు' అందుకున్నాడా? నితిన్ ఖాతాలో హిట్ పడిందా?

**కథేంటంటే...**

జై (నితిన్) విలువిద్యలో దేశం తరపున ఆడి ఎన్నో పతకాలు సాధిస్తాడు. మరొక పెద్ద లక్ష్యంపై గురి పెట్టినా, ఏకాగ్రత కుదరదు. మనసుని ఏవో జ్ఞాపకాలు వెంటాడుతూ ఉంటాయి. అక్క స్నేహలత (లయ)తో ముడిపడిన జ్ఞాపకాలే అవి అని కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది. జై చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలతో కుటుంబానికి దూరమవుతుంది స్నేహలత. ఇంకెప్పుడూ పుట్టింటి గడప తొక్కనని శపథం చేసి వెళ్లిపోతుంది. ఆ మాట ప్రకారమే తండ్రి చనిపోయినా, ఇంటి వైపు తిరిగి చూడదు. అక్క విషయంలో చేసిన ఓ చిన్న తప్పు జైని వెంటాడుతూ ఉంటుంది. ఆ తప్పు గురించి చెప్పి, మళ్లీ అక్కకు దగ్గరవ్వాలని తన స్నేహితురాలు చిత్ర (వర్ష బొల్లమ్మ)తో కలిసి బయల్దేరతాడు. తీరా అక్కడకు వెళ్లాక ఆమె తన కుటుంబంతో కలిసి అంబర గొడుగు అటవీ ప్రాంతంలో జరిగే అమ్మవారి జాతరకు వెళ్లినట్టు తెలుస్తుంది. అలాగే ఆమె తన పేరును ఝాన్సీగా మార్చుకున్నట్టు తెలుసుకుంటాడు. దీంతో తన సోదరిని కలిసేందుకు జై కూడా అటవీ ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమవుతాడు. మరోవైపు ఝాన్సీ, ఆమె కుటుంబాన్ని అజర్వాల్ (సౌరభ్ సచ్‌దేవా) ముఠా లక్ష్యంగా చేసుకుంటుంది. మరి జై తన అక్క ఝాన్సీని కలుసుకున్నాడా? అజర్వాల్ ముఠా నుంచి ఝాన్సీ, ఆమె కుటుంబం ఎలా బయట పడింది? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

**ఎలా ఉందంటే...**

అక్కా తమ్ముడి కథతో ముడిపడిన ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా ఇది. అయితే ఆ బంధం చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు.. అడవిలో హీరో చేసే సాహసాలు రెండూ మెప్పించలేదు. భోపాల్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో గతంలో జరిగిన గ్యాస్ లీక్ సంఘటనల్ని గుర్తు చేస్తూ ఆసక్తికరంగానే దర్శకుడు సినిమాని మొదలుపెట్టాడు. ముఖ్యంగా విలన్ పరిచయ సన్నివేశాలు సినిమాలో మరింతగా లీనం చేస్తాయి. ఆ తర్వాత అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు దూరమైన తీరు, కుటుంబ నేపథ్యంలోని ఆ సన్నివేశాలు భావోద్వేగాలపై అంచనాల్ని పెంచుతాయి. హీరో అడవి బాట పట్టేవరకూ సినిమా ట్రాక్‌లోనే వెళ్తుంది. ఆ తర్వాత నుంచే గాడి తప్పింది.అడవిలో పాత్రలు చేసే ఆర్తనాదాలు తప్ప, మరే ఇతర భావోద్వేగం ప్రేక్షకుడి హృదయాన్ని తాకవు. తొలి అరగంట తర్వాత సినిమా పూర్తిగా యాక్షన్ అడ్వెంచర్‌గా మలుపు తీసుకుంటుంది. ఝాన్సీకి, ఆమె కుటుంబానికీ రక్షణగా ఉంటూ, వాళ్లని అంబర గొడుగుని దాటించే బాధ్యత హీరోది. 'ఖైదీ' సినిమాని గుర్తుచేసే సందర్భం అది. అలాంటప్పుడు యాక్షన్ డిజైన్ థ్రిల్లింగ్‌గా ఉండాలి. హీరో చేసే సాహసాలు కట్టిపడేయాలి. కానీ, ఈ సినిమాలో అలాంటిదేమీ జరగదు. విజువల్స్‌తోనూ, సౌండ్‌తోనూ కట్టిపడేయాలనే ప్రయత్నం తప్ప, ఇతర యాక్షన్ సన్నివేశాలు, భావోద్వేగాలపై దృష్టిపెట్టలేదు.

**వర్ష బొల్లమ్మ.. ఈ ఆసక్తికర విషయాలు తెలుసా?**

ద్వితీయార్ధంలోనూ కథ, సన్నివేశాలేమీ మారవు. ఈసారి మరింత ప్రమాదకరంగా కనిపించే బౌంటీ హంటర్స్‌ని రంగంలోకి దింపుతాడు విలన్. దాంతో నాలుగైదు గ్యాంగ్‌లు హీరో వెంట పడుతుంటాయి. చుట్టూ నిప్పుని రాజేసి, మధ్యలో హీరో ఉంటూ చేసే ఓ పోరాట ఘట్టం మినహా ఇతర యాక్షన్ సన్నివేశాలేవీ ప్రభావం చూపించవు. ప్రీ క్లైమాక్స్ మగధీర సినిమాలో వంద మంది యోధులతో సాగే పోరాటాన్ని గుర్తు చేస్తుంది. ఇలాంటి సినిమాల్లో సన్నివేశాలు ఆద్యంతం థ్రిల్‌ని పంచుతూ, పరుగులు పెట్టాలి. ఆ సీరియస్‌నెస్ కోసమని పాటలు, రొమాంటిక్ సన్నివేశాల జోలికి కూడా వెళ్లరు. (Thammudu Movie Review telugu) ఈ సినిమా విషయంలోనూ అలాంటి జాగ్రత్తలే తీసుకున్నాడు దర్శకుడు శ్రీరామ్ వేణు. కానీ ఆ అడవిలో హెల్ప్ డెస్క్‌ని చూపిస్తూ, హీరోయిన్ సప్తమి గౌడ చుట్టూ మలిచిన సన్నివేశాలు కథా గమనాన్ని దెబ్బతీశాయి. కథానాయకుడి పాత్రని మరింత బలహీనంగా మార్చేశాయి. సినిమాలో ఆకట్టుకునే విషయం ఏదైనా ఉందంటే.. ప్రతినాయకుడి పాత్రని డిజైన్ చేసిన విధానమే. సౌండ్ డిజైన్, విజువల్స్ కూడా ఓ మోస్తరు ప్రభావం చూపిస్తాయి.

**ఎవరెలా చేశారంటే..**

జై అనే ఆర్చరీ క్రీడాకారుడిగా కనిపిస్తాడు నితిన్. ఆయన కెరీర్‌కి పెద్దగా ఉపయోగపడని సినిమా ఇది. యాక్షన్ ఘట్టాలు మినహా ఆయన ప్రత్యేకంగా చేయడానికంటూ ఇందులో ఏమీ లేదు. లుక్ కూడా మారలేదు. లయ ప్రాధాన్యమున్న పాత్రలోనే కనిపిస్తారు కానీ, అది సినిమాపై పెద్దగా ప్రభావం చూపించదు. ప్రతినాయకుడిగా నటించిన సౌరభ్ సచ్‌దేవా మెప్పిస్తాడు. వర్ష బొల్లమ్మ, శ్వాసిక విజయన్ పోరాట ఘట్టాలతోనూ ఆకట్టుకుంటారు. సప్తమిగౌడ చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతిక విభాగాల్లో సంగీతం, ఛాయాగ్రహణం పనితీరు మెప్పిస్తుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు శ్రీరామ్ వేణు రచనలోనే బలం లేదు.

**బలాలు**

**+ ప్రతినాయకుడి పాత్ర డిజైన్**

**+ సాంకేతిక బృందం పనితీరు**

**బలహీనతలు**

**- కొరవడిన భావోద్వేగాలు**

**- బలం లేని కథ, కథనాలు**

**చివరిగా: ప్చ్.. సారీ 'తమ్ముడు'**

**గమనిక:** ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టి కోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!

రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందకొచ్చారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'తమ్ముడు'. అభిమానుల భారీ అంచనాల మధ్య ఇవాళే థియేటర్లలో విడుదలంది. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలకపాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పై దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. అయితే తొలి రోజే ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌ను తెచ్చుకుంది. ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ఈ సినిమాపై భారీస్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి.అయితే మొదటి రోజు మిశ్రమ స్పందన తెచ్చుకున్న తమ్ముడు మూవీ ఓటీటీ స్ట్రీమింగ్‌పై నెటిజన్స్ ఆరా తీస్తున్నారు. ఇంతకీ ఈ సినిమా ఏ ఓటీటీలో రానుందని తెగ వెతికేస్తున్నారు. ఈ సినిమా విడుదలైన ఎనిమిది వారాల తర్వాతే డిజిటల్ ఫ్లాట్‌ఫామ్‌లో సందడి చేసే అవకాశముంది. ఈ సినిమాను హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి వచ్చే రెస్పాన్స్ చూస్తే కాస్తా త్వరగానే ఓటీటీలోకి సందడి చేసే ఛాన్స్ కనిపిస్తోంది.



# అండర్ 16 రోజులను గుర్తు చేశావు

## కుమారుడి ఇన్నింగ్స్‌పై గిల్ తండ్రి సంతోషం

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ద్విశతకం బాదాడు. ఏకంగా 269 పరుగులు చేసి అత్యధిక స్కోరు చేసిన ఆసియా సారథిగా నిలిచాడు. ఈక్రమంలో ట్రిపుల్ సెంచరీ మిస్ కావడం అభిమానులను బాధించినా.. అతడి ఆటతీరు మాత్రం ఆకట్టుకుంది. తన కుమారుడి సుదీర్ఘ ఇన్నింగ్స్‌పై గిల్ తండ్రి లక్ష్విందర్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తల్లిదండ్రులు పంపించిన వాయిస్ మెసేజ్‌ను గిల్ వింటున్న వీడియోను బీసీసీఐ సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

**ఆ క్యాచ్ నాలో ఆత్మవిశ్వాసం పెంచింది: శుభ్‌మన్ గిల్**

''అద్భుతంగా ఆడావు. నీ బ్యాటింగ్‌ను చాలా ఆస్వాదించా. ఇప్పుడు నా మనసు చాలా ప్రశాంతంగా ఉంది. నీ ఆటను చూస్తుంటే.. అండర్16, అండర్19 రోజుల్లో ఆడినట్లే అనిపిస్తోంది. నీ ఆట చూసి గర్వపడుతున్నా'' అని గిల్ తండ్రి వ్యాఖ్యానించారు. ''నీ బ్యాటింగ్‌ను చూస్తుంటే చాలా ఆనందమేసింది. మున్ముందూ ఇలాగే ఆడుతూ ఉండాలి'' అని గిల్ తల్లి ఆకాంక్షించారు. భారీ ఇన్నింగ్స్ మాత్రమే కాకుండా.. రెండోరోజు ఆటలో అత్యంత క్లిష్టమైన క్యాచ్‌ను అందుకొని శభాష్ అనిపించుకున్నాడు.

**వారిద్దరి అభిప్రాయాలే ముఖ్యం..**

''ఇలాంటివి ఎన్నో ఆయన నుంచి నాకు వస్తూనే ఉంటాయి. అలాగే నేను ట్రిపుల్ సెంచరీ చేజార్చుకోవడం పైనా మేం మాట్లాడుకున్నాం. అయితే, ఈ మ్యాచ్‌లో మేం విజయం సాధిస్తామనే నమ్మకంతో ఉన్నాం. క్రికెట్‌కు సంబంధించి ఇద్దరి అభిప్రాయాలను గౌరవిస్తా. ఒకరు మా నాన్న. మరొకరు నా ఫ్రెండ్ అభిషేక్ శర్మ. నాన్న కోసమే క్రికెట్ ఆడుతున్నా. ఇక నేను ఎక్కువగా ప్రాక్టీస్ చేసింది నా స్నేహితుడితోనే. వారు చెప్పే మాటలను జాగ్రత్తగా వింటా'' అని గిల్ వ్యాఖ్యానించాడు.

**గిల్‌పై గంగూలీ ప్రశంసలు**

''ఇది పరిపూర్ణమైన ఇన్నింగ్స్. మాస్టర్ క్లాస్ ఆటతీరు. నేను ఇప్పటివరకు ఇంగ్లాండ్‌లో చూసిన ఇన్నింగ్స్‌ల్లో ఇదే అత్యుత్తమం. గత కొన్ని నెలలుగా చాలా మెరుగ్గా ఆడుతున్నాడు. ఇంగ్లాండ్‌పై రెండో టెస్టులో భారత్ విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా'' అని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ పోస్టు చేశాడు.



# మూడో రోజు ముగిసిన ఆట..

# అదరగొట్టిన సిరాజ్, ఆకాశ్

**ఎడ్జ్‌బాస్టన్:** ఇంగ్లాండ్ తో ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసింది. ఓవర్‌నైట్ స్కోర్ 77/3తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో వికెట్ కీపర్ జేమీ స్మిత్ (184*: 207 బంతుల్లో 21 ఫోర్లు, 4 సిక్స్‌లు), హ్యారీ బ్రూక్ (158: 234 బంతుల్లో 17 ఫోర్లు, ఒక సిక్స్) శతకాలతో చెలరేగారు. భారత బౌలర్లలో సిరాజ్ (6/70), ఆకాశ్ దీప్ (4/88) అదరగొట్టారు. వీరిదెబ్బకు ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఆరుగురు డకౌట్ అయ్యారు. రూట్ (22), క్రిస్ వోక్స్ (5) పరుగులు చేశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 64 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్ (28*), కరుణ్ నాయర్ (7) ఉన్నారు. యశస్వి జైస్వాల్ (28) పరుగులు చేశాడు. 51 పరుగుల వద్ద జోష్ టంగ్ బౌలింగ్‌లో జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది.

**బ్రూక్, స్మిత్ భారీ భాగస్వామ్యం**

77 పరుగులతో మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు ఆదిలోనే సిరాజ్ షాక్ ఇచ్చాడు. వరుస బంతుల్లో రూట్ (22), స్టోక్ (0)ను ఔట్ చేశాడు. వీరిద్దరూ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. దీంతో 84 పరుగులకే ఆ జట్టు 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో బ్రూక్‌తో జట్టు కట్టిన స్మిత్ ఇన్నింగ్స్ స్వరూపాన్నే మార్చేశారు. ఒకే ఓవర్లో సిరాజ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు కొట్టిన బ్రూక్ ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాడు. అనంతరం స్మిత్ చెలరేగిపోయాడు. వన్డే తరహాలో ఇన్నింగ్స్ ఆడాడు. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో స్మిత్ వరుసగా నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. దీంతో ఒకే ఓవర్‌లో 23 పరుగులు వచ్చాయి. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా ఫోర్లు, సిక్స్‌లతో చెలరేగడంతో ధారాళంగా పరుగులు వచ్చాయి. ఏమాత్రం ఒత్తిడి పడనీయకుండా వీరు ఇన్నింగ్స్‌ను నిర్మించారు .ఈ క్రమంలో జేమీ స్మిత్ జడేజా బౌలింగ్‌లో వరుసగా రెండు బంతులను బౌండరీ దాటించి 82 బంతుల్లో శతకం చేశాడు. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి బ్రూక్ సైతం సెంచరీ (137 బంతుల్లో) చేశాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 303 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే వీరి జోడీని ఆకాశ్ దీప్ విడదీశాడు. 387 పరుగుల వద్ద ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో బ్రూక్ బౌల్డ్ అయ్యాడు. అనంతరం 20 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ మిగతా వికెట్లను కోల్పోయింది. ఆకాశ్ బౌలింగ్‌లోనే క్రిస్ వోక్స్ ఏడో వికెట్‌గా వినుదిరగగా, చివరి మూడు వికెట్లను సిరాజ్ తీశాడు. జేమీ స్మిత్ 184 పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు. ఇంగ్లాండ్ బ్యాటర్లు కొంచెం సేపు క్రీజులో ఉండింటే స్మిత్ డబుల్ సెంచరీ చేసేవాడే.





# నేను చెత్తగా ఆడా.. గుకేశ్ చేతిలో గట్టి దెబ్బ పడింది: కార్ల్‌సన్

క్రొయేషియా వేదికగా జరుగుతున్న గ్రాండ్ చెస్ టోర్నమెంట్ ర్యాపిడ్ విభాగంలో మాగ్నస్ కార్ల్‌సన్‌కు ఓటమి ఎదురైంది. ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడిని భారత చెస్ స్టార్ దొమ్మరాజు గుకేశ్ మట్టి కరిపించాడు. టోర్నీకి ముందు గుకేశ్‌ను బలహీన ఆటగాడిగా అభివర్ణించిన కార్ల్‌సన్.. ఇప్పుడు ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం. 18 ఏళ్ల గుకేశ్ చేతిలో గట్టి శిక్ష పడిందని కార్ల్‌సన్ వ్యాఖ్యానించాడు. '' ఈ టోర్నీ ఆసాంతం చాలా చెత్తగా ఆడా. ఇప్పుడు గుకేశ్ చేతిలో గట్టి దెబ్బపడింది. తొలుత నేను మంచి స్థితిలో ఉన్నానని అనిపించింది. గుకేశ్ తన అవకాశాలను సృష్టించుకున్నాడు. నాకు ఎక్కువ సమయం లేకపోవడంతో నేను హ్యాండిల్ చేయలేకపోయా. గుకేశ్ చాలా మంచి ఎత్తులు వేశాడు. ఒకటి, రెండుచోట్ల నాకు ఛాన్స్ వచ్చినా నిలబెట్టుకోలేకపోయా. చివరికి ఓటమి తప్పలేదు. అత్యంత చెత్తగా ఆడా. ఈ క్రెడిట్ మొత్తం గుకేశ్‌దే. చాలా అద్భుతంగా ఆడాడు'' అని కార్ల్‌సన్ తెలిపాడు. క్రొయేషియా టోర్నీ ప్రారంభానికి ముందు కార్ల్‌సన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గుకేశ్ ఆటను తక్కువ చేసేలా వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడు గుకేశ్‌పై ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం.



# టీమ్ ఇండియా క్రికెట్: వైట్‌బాల్‌తో అదుర్స్..

# రెడ్ బాల్‌తో మాత్రం..

టీమ్‌ఇండియా గత ఆరు నెలల్లో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, అయిదు టీ20లు, 8 వన్డే మ్యాచ్‌లు ఆడింది. వైట్ బాల్ క్రికెట్‌లో భారత జట్టుకు తిరుగులేనప్పటికీ, సుదీర్ఘ ఫార్మాట్‌లోనే కాస్త తడబడుతోంది. టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ తమ రిటైర్మెంట్లను ప్రకటించడంతో ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వన్డే జట్టుకు రోహిత్ శర్మ, టీ 20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ సారథులుగా కొనసాగుతున్నారు. ఈనేపథ్యంలో గత ఆరు నెలల్లో ఈ మూడు ఫార్మాట్లలో టీమ్‌ఇండియా ప్రదర్శన ఎలా ఉందంటే...

**టీ20ల్లో సూపర్బ్!**

ఇంగ్లాండ్ జట్టు.. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకు భారత్‌లో పర్యటించింది. అందులోభాగంగా అయిదు టీ20 మ్యాచ్‌లు జరిగితే టీమ్‌ఇండియా నాలుగు మ్యాచుల్లో విజయం సాధించింది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చెన్నై వేదికగా రెండో టీ20లో భారత జట్టు రెండు వికెట్ల తేడాతో విజయ కేతనం ఎగుర వేసింది.

రాజ్‌కోట్‌లో నిర్వహించిన మూడో టీ20లో ఇంగ్లాండ్ 26 పరుగుల తేడాతో గెలుపొందింది. పుణెలో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 15 పరుగులతో విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన ఆఖరి, అయిదో టీ20లో 150 పరుగుల భారీ తేడాతో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించింది. ఇలా మొత్తంగా అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత జట్టు 41 తేడాతో కైవసం చేసుకుంది.

**వన్డేల్లో ఇలా..**

నాగ్‌పుర్ వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కటక్‌లో నిర్వహించిన రెండో వన్డేలో భారత జట్టు 4 వికెట్ల తేడాతో, అహ్మదాబాద్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొత్తంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 30 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో..**

దుబాయి, పాకిస్థాన్ వేదికగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ సత్తా చాటింది. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా తన మ్యాచ్‌లన్నీ దుబాయి వేదికగా ఆడింది. ఫిబ్రవరి 20న జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఫిబ్రవరి 23న భారత్ తన చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లోనూ టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

న్యూజిలాండ్‌తో మార్చి 02న జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 44 పరుగుల తేడాతో విజయం సాధించింది.

మార్చి 04న జరిగిన మొదటి సెమీఫైనల్‌లో భారత్, ఆసీస్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

మార్చి 09న జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ న్యూజిలాండ్, టీమ్‌ఇండియాల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐసీసీ ఛాంఫియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో టీమ్ ఇండియా అయిదు మ్యాచ్‌లు ఆడితే అయిదింట్లోనూ విజయం సాధించింది.

**ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో..**

తర్వాత భారత జట్టు జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. అందులోభాగంగా అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌లో మరో నాలుగు మ్యాచ్‌లు మిగిలిఉన్నాయి. జులై 02న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది.

అంటే గత ఆరు నెలల్లో ఇప్పటివరకు టీమ్‌ఇండియా 8 వన్డేలు ఆడితే అన్నింట్లోనూ విజయం సాధించింది. అయిదు టీ20 లు ఆడితే నాలుగింట్లో గెలుపొందింది. ఒక మ్యాచ్‌లో మాత్రం పరాజయం పాలైంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్‌లో, అలాగే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా జనవరి 03 జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్‌లోనూ టీమ్ ఇండియా ఓడిపోయింది. అంటే (ఆరు నెలల కాలంలో) రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే రెండింట్లోనూ భారత జట్టు ఓడిపోయింది.

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా మొత్తంగా.. అయిదు టెస్ట్ మ్యాచ్‌లు జరిగితే అందులో భారత్ ఒక మ్యాచ్ గెలిచి, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

**టీమిండియా మహిళల జట్టు విజయకేతనం!**

జనవరిలో ఐర్లాండ్ జట్టు భారత్‌లో పర్యటించింది. ఇందులోభాగంగా జనవరి 10 నుంచి 15 మధ్య మూడు వన్డే మ్యాచ్‌లు జరిగితే ఈ మూడింట్లోనూ టీమిండియా మహిళల జట్టు విజయకేతనం ఎగుర వేసింది. తర్వాత శ్రీలంకలో జరిగిన ముక్కోణపు ట్రోఫీలో (శ్రీలంక, దక్షిణాఫ్రికా, భారత్) భారత జట్టు అయిదు వన్డే మ్యాచ్‌లు ఆడితే నాలుగింట్లో గెలుపొందింది. ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. ఈ ముక్కోణపు ట్రోఫీని కూడా భారత మహిళల జట్టే కైవసం చేసుకుంది.

ప్రస్తుతం టీమిండియా.. ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా అయిదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఇప్పటివరకు ఒక టీ20 పూర్తైంది. ఈ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు విజయం సాధించింది. మరో నాలుగు టీ20లు జరగాల్సిఉంది.

# బంగ్లాదేశ్ పర్యటన కష్టమే.. బీసీసీఐకి అనుమతివ్వని కేంద్రం!

ఆగస్టులో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు భారత్ పర్యటించాల్సి ఉంది. అయితే, బంగ్లాలో అనిశ్చిత రాజకీయ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో టీమ్‌ఇండియా అక్కడికి వెళ్లడం కష్టమేనని సమాచారం. ఈ విషయంలో బీసీసీఐకి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది. ఆగస్ట్ 17 నుంచి వన్డే సిరీస్ జరగాలి. కానీ, అక్కడ స్థానిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండటంతో ఆటగాళ్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని కేంద్రం స్పష్టంచేసినట్లు కథనాలు వస్తున్నాయి. కేంద్రం నుంచి అనుమతి వస్తేనే జట్టును పంపిస్తామని ఇప్పటికే బీసీసీఐ వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే.

**త్వరలోనే సంయుక్త ప్రకటన**

మరోవైపు భారత్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు తామెప్పుడూ సిద్ధమేనని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) తెలిపింది. ఇప్పుడు కాకపోయినా మరోసారి అవకాశం కల్పించాలని కోరుతోంది. ఈ క్రమంలో భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని నేపథ్యంలో.. త్వరలోనే బీసీసీఐ, బీసీబీ సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. సిరీస్‌లను వాయిదా వేయడమా లేదా రద్దు చేయడమా? అనేది అప్పుడే నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో మ్యాచుల మాదిరిగా తటస్థ వేదికల్లో నిర్వహిస్తారా? అనేది కూడా ఓ ఆప్షన్‌గా ఉందనేది క్రికెట్ వర్గాల నుంచి వినిపిస్తోన్న మాట.



**అమ్మకాలను నిలిపేసిన బంగ్లా బోర్డు**

టీమ్‌ఇండియాతో మ్యాచులంటే ఎంత క్రేజ్ ఉంటుందో అందరికీ తెలిసిందే. దీనిని ఆదాయంగా మార్చుకొనేందుకు ప్రతి దేశం ఎదురుచూస్తుంటుంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టులో భారత్‌తో మ్యాచుల నేపథ్యంలో సిరీస్ మీడియా హక్కుల అమ్మకంతో భారీగా ఆదాయం ఆర్జించాలని బీసీబీ భావించింది. జులై 7, జులై 10న బిడ్డింగ్ నిర్వహించాలని తొలుత ఏర్పాట్లు చేసింది. ఇప్పుడు టీమ్ఇండియా పర్యటన వాయిదా పడే అవకాశాలు ఉండటంతో మీడియా హక్కుల అమ్మకాలనూ నిలిపేస్తూ నిర్ణయం తీసుకుంది. జులై 2025 నుంచి జూన్ 2027 మధ్య రెండేళ్ల కాలానికి మొదట మీడియా హక్కులను అమ్మాలని ప్రణాళికలను సిద్ధం చేసింది. పాకిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్ (జులై 17 నుంచి జులై 25 వరకు) నుంచే అమల్లోకి తీసుకురావాలని అనుకుంది. ఆ ప్రణాళికలన్నింటినీ పక్కన పెట్టేయడం గమనార్హం.